## సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారిగా లక్ష్మణ్

**సిద్దిపేట రూరల్, జూన్ 2, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా రవాణాశాఖ ఇంచార్జి అధికారిగా లక్ష్మణ్ సోమవారం జిల్లా కేంద్రంలోని డిటిఒ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన క్రిస్టోఫర్ స్థానంలో సిరిసిల్ల జిల్లా రవాణాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్‌ను ఇంచార్జి డిటిఒగా నియమిస్తూ రవాణాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. డిటిఒగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణ్‌కు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్‌నారాయణ, ఏవో నజీర్ పుష్పగుచ్ఛాని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి డిటిఒ లక్ష్మణ్ మాట్లాడుతూ రవాణాశాఖ వరంగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. 18 యేండ్లు దాటిన ప్రతి వాహనదారుడు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రతి వాహనానికి బీమా కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## రైల్వే అభివృద్ధిపై ఇంజనీర్‌తో సమీక్షించిన ఎంపి

**రామచంద్రాపురం, జూన్ 2, ప్రభాతవార్త:** రైల్వే సహాయ మంత్రి సోమన్నకు రైల్వే అభివృద్ధి పనుల వేగవంతం చేయాలని ఎంపిరఘు నందన్‌రావు వినతి పత్రం అందచేసిన విషయం పాఠకులకు విధితమే. సహాయమంత్రి సూచనల మేరకు కొనసాగుతున్న పురోగతిపై సోమవారం ఇంజనీర్‌తో ఎంపి రఘునందన్‌రావు సమీక్షించారు. తెల్లాపూర్‌లో ఆర్‌యుబి(రోడ్డు అండర్ బ్రిడ్జి) పూడికతీత, నూతన ఆర్‌యుబి నిర్మాణం, తెల్లాపూర్‌లో రైల్వే టెర్మినల్ నిర్మాణం, కొల్లూరు-వెలిమెల మధ్య రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులపై రఘునందన్‌రావు ఇంజనీర్‌తో సమీక్షించారు.



ఇంజనీర్‌తో సమీక్షిస్తున్న ఎంపి రఘునందన్‌రావు



జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

## అమరుల త్యాగాలు మరువలేనివి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 2: ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, కలెక్టరేట్‌లోను, జిల్లా పరిషత్ కార్యాలయంలోనూ, జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాష్ట్రం కోసం అమరుల త్యాగాలు మరువ లేనివన్నారు. తెలంగాణ సాధించిన ఘనతలు నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. వేడుకల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, (రెవెన్యూ) మాధురి జిల్లా అధికారులు, సిబ్బంది. పాల్గొన్నారు.

## 3లక్షల 850 టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం

### -65716 మంది రైతులకు 599 కోట్లు చెల్లించాం
### -మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**కొల్చారం, జూన్ 2, ప్రభాతవార్త:** జిల్లాలోని 350 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు పూర్తయినట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని కోనాపూర్‌లో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3లక్షల 850 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 65716 మంది రైతులకు 599 కోట్ల రూపాయలను చెల్లించినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపేలా చూడాలని సూచించారు. రైతులకు ఇబ్బందులకు గురికాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం రవాణకు సరిపడా వాహనాలు అందుబాటులో పెట్టుకుని వర్ష సందులను ఎగుమ తులు, దిగుమతులు వెంటనే జరిగేలా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. మరో వారం రోజుల్లో కొనుగోలు పూర్తి కావస్తోందన్నారు. తడిసిన ధాన్యం చివరిగింజవరకు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడాల్సిన అవసరంలేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, మోసిన్, ఆర్ఐ ప్రభాకర్,, రంగంపేట సొసైటీ వైస్ చైర్మన్ మల్లేశం, పాల్గొన్నారు.

### ఉత్తమ పోలీసు సేవ అవార్డుకు

## ఎంపికైన ఎఎస్ఐ యాదగిరి

**హత్నూర, జూన్ 2, ప్రభాతవార్త :** హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన ఏ యాదగిరి పోలీసు శాఖలో 35 సంవత్సరాలు విశేషసేవలు అందించి, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అందించే పోలీస్ జిల్లా ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికయ్యారు. కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరిన అతను, 2023 లో ఏఎస్ఐ గా పదోన్నతి పొంది,. ప్రస్తుతం జిల్లా కేంద్రం సంగారెడ్డి లోని స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహిస్తున్నారు. సొంత గ్రామం కాసాలలో అతని తండ్రి పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

## బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణం

### పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, జూన్ 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలోని నూతనంగా నిర్మించిన బీరప్ప దేవాలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప కామరతి దేవి కళ్యాణ మహోత్సవంలో సోమవారం మెదక్ జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే. పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మండల నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కురుమ సంఘంనాయకులు పద్మదేవేందర్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు సోములు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఏడుపాయల మాజీ చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట్ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి,ఆరేపల్లి తాజా మాజీ సర్పంచ్ దావుల శ్రీనాథరావు,ఎంపీటీసీ జ్యోతి సాయిలు, మండల మాజీ సర్పంచులు నర్సింలు, నవీన్ గౌడ్, శ్రీనివాస్, నాయకులు వెంకటేశంసేట్, కొడపాక శంకర్, ఆరేపల్లి బిఆర్‌ఎస్ నాయకులు ఉమామహేశ్వరరావు మాణిక్‌రావు, రమేష్, రామచంద్రరావు, రాజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మార్గం స్ఫూర్తిదాయకం : మాజీ ఎమ్మెల్యే

**హవేళీఘణపూర్, జూన్ 2,ప్రభాతవార్త:** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గాజిరెడ్డిపల్లి తండాలో దుర్గా భవాని,సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పద్మదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తండాలో సేవాలాల్ మహారాజు గుడి కట్టడం అభినందనీయమని అన్నారు.గిరిజన ఆరాధ్యదైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ అనిసమాజ శ్రేయస్సు కోరుకునే గురువులను స్మరించుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆహ్వానించినదుకు తండా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ గారిని ఘనంగా సన్మానించారు.గాజిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్, లంబాడి. రవి, నాయకులు రంజా, సాప. సాయిలు, రవి బద్రు శ్రీనివాస్, దాస్, సత్తయ్య, లక్ష్మినారాగౌడ్, సురేందర్, ధన్ సింగ్, సురేందర్, మహిపాల్, చరణ్ సింగ్, మోహన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ

### దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న రాష్ట్రం
### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎందరో అమరవీరుల ప్రాణత్యాగాల పునాదుల పై ఏర్పడ్డ తెలంగాణ అన్ని రంగాల్లో దశ దిశల వెలుగు విరాజిమ్ముతు దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన ఉత్సవాలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మను చౌదరి, సీపీ డాక్టర్ అనురాధతో కలిసి పోలీసు గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలిపేందుకు సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.తెలంగాణ ఉద్యమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అనది కారులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, యువకులు, మేధావులు అన్ని వర్గాల ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా జూన్2014న రాష్ట్రం ఏర్పడి ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కల సాకరమై నేడు స్వచ్ఛ తెలంగాణలో జీవిస్తున్నామన్నారు. స్వర్గీయ ప్రొ॥ అచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అశయానికి అనుగుణంగా ప్రజా ప్రభుత్వం తెలంగాణను ఉజ్వల తెలంగాణగా మార్చేందుకు నిరంతం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కోటిమంది అడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు.ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, రూ.500 వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంనచేయడం జరుగుతుందన్నారు. 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగిందన్నారు.రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలుచేసి మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. పేదలకు సన్న బియ్యంఅందించడం జరుగుతుందన్నారు. యువతి, ఉపాధి, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని ప్రపంచ వేదిక పై ఆవిష్కరించడంలో విజయం సాధించినట్లు తెలిపారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. జిల్లాను అన్ని రంగాలల్లో అగ్రస్థానంలో నిలపడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం తెలంగాణ అమరవీరుల కుటుంబసభ్యులను మంత్రి అధికారులతో కలిసి ఘనంగా సత్కరించారు. అంతకు ముందు రంగదాంపల్లి చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి ఆయన ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్‌హామీద్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ లింగం మూర్తి, ఆర్డీఓ సదానందం, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



అమరవీరుల కుటుంబీకులను సన్మానిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి బ్యూరో జూన్ 2, ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లాలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంగారెడ్డిలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా వివరించారు.ఈ వేడుకల్లో కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ పరితోష్‌పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవ్‌రెడ్డి, ఎమ్ఎల్‌సి అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయచైర్మన్ అంజయ్య, అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఇతర విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, అటవీ, పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్, వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.



పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

# భూబాధితులకు న్యాయం జరిగే వరకు వెంటే ఉంటా

### కలెక్టర్‌తో ఫోన్ లో మాట్లాడి న్యాయం చేయాలని కోరిన హరీష్‌రావు

**గుమ్మడిదల జూన్ 2(ప్రభాతవార్త) :** గుమ్మడిదల సర్వే నెంబర్ 109 భూమి విషయంలో న్యాయం జరిగేవరకు బాధిత రైతులకు తోడుంటానని మాజీమంత్రి హరీష్‌రావు హామీ ఇచ్చారు. రాష్ట్రనాయకులు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు హరీష్ రావును కలిసి తమ సమస్యలు వివరించారు. రైతుల వేదన విన్న హరీష్ రావు వెంటనే కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు.గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఒక్కో రైతుకు 600 గజాల భూమిని ఇవ్వాలని నిర్ణయించామని, దాని విలువ సుమారు 60 లక్షలు, నేటి ప్రస్తుత విలువ 2 కోట్లు ఉంటుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా లగచర్లలో రైతులకు పరిహారం చెల్లించి ఉద్యోగాలు ఇచ్చినట్లు, అదే తరహాలో గుమ్మడిదల రైతులకూ న్యాయం జరగాలని కలెక్టర్‌ను కోరారు.ప్రస్తుత ప్రభుత్వం పరిహారం అంశంలో గ్రామ పంచాయతీలో మూడు రెట్లు, మున్సిపల్ పరిధిలో రెండు రెట్లు ఇవ్వాలని చెబుతోందని అధికారులు వెల్లడించారు. ప్రస్తుత భూమి విలువ 7.5 లక్షల రూపాయలు కాబట్టి మున్సిపల్ ప్రాంతంగా 15 లక్షల పరిహారం ఇస్తామని చెప్పారు. అయితే రైతుల అసలు నష్టానికి ఇది సరిపోదని, తగిన పరిహారం, ఉద్యోగంతో పాటు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన పోరాటం చేస్తానని హరీష్ రావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్, నాయకులు బాలకృష్ణారెడ్డి దేవేందర్ రెడ్డి, రాజశేఖర్, మంగయ్య, మల్లేష్ గౌడ్, సదానంద రెడ్డి, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి ఆంజనేయులు యాదవ్, సూర్యనారాయణ, చంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మల్లేష్, మోహన్, బీరప్ప, నారాయణ యాదవ్, పెంటయ్య, రాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



హరీష్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న గుమ్మడిదల నాయకులు

# అన్ని రంగాల్లోనూ ప్రథమ స్థానంలో తెలంగాణ

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవ రావు

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉందని ఆర్థిక, సామాజిక తెలంగాణ అభివృద్ధికి అందరూ సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర సలహాదారు కె.కేశవరావు అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగాగా హాజరైన ఆయన జాతీయ జెండాను సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు, అడిషనల్ కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పి మహేందర్, గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, ఇతర ప్రభుత్వఅధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లోలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి వందనంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించుకుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తుచేశారు. ప్రత్యేకతెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తుచేసుకుంటూ 11 వసంతాలు పూర్తిచేసుకొని 12వ వసంతంలోకి అడుగు పెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మన మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం ప్రింట్!! ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్య, వైద్యం తెలంగాణ అగ్రగామిగా నిలుస్తుంది భూభారతి, రైతు రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ ఆరు గ్యారెంటీల పథకాలు క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలవుతున్నాయన్నారు. ప్రజలు కోరుకునే సంక్షేమం ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎఫ్ జోజి, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ పతకానికి వందనం చేస్తున్న కేశవరావు



మంత్రి దామోదర్‌కు ఆహ్వానపత్రిక అందచేస్తున్న బాధ్యుతలు

## ఆలయ వార్షికోత్సవానికి రావాలని మంత్రి ఆహ్వానం

**చౌటకూరు, జూన్ 2, ప్రభాతవార్త:** ఈ నెల 11న మండల పరిధిలోని బొమ్మరెడ్డి గూడెంలోని శ్రీభవానిమాత, సేవలాల్ మహారాజ్ ఆలయ 20వ వార్షికోత్సవ పూజా మహోత్సవాలకు హాజరు కావాలని గ్రామ, ఆలయ కమిటి బాధ్యులు సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహాకు ఆహ్వానపత్రికను అందచేశారు. సందర్భంగా ఆలయ కమిటి బాధ్యులు మాట్లాడుతూ 11న సంత్ తపస్వి రామరావు మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం, 12న బోనాల ఊరేగింపు, మహాభోగిబండార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ్ పూజా కార్యక్రమాలకు హాజరుతానని హామి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి డైరెక్టర్ రాములు నాయక్, మాజీ సర్పంచన మమతా రఘునాయక్, గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు జైపాల్ నాయక్, గామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరిసింగ్ నాయక్, మేఘరాజ్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణపతి నాయక్, కుమ్మరి సాయిలు, నేనావత్ కిషన్, కుమ్మరి రాజు, మహేష్ రాథోడ్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దుర్వాస్, మేగావత్ రాములు రవి నాయక, మూడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం



సదాశివపేటలో జండాను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సదాశివపేట, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సదాశివపేట పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో జాతీయ జండాలను ఆవిష్కరించి అవతరణ దినోత్సవాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జాతీయ జండాను ఆవిష్కరించారు.

## రాష్ట్ర స్థాయి విద్యా పరిశోధనకు ఎంపికైన ఉపాధ్యాయుడు

**చిన్నశంకరంపేట, జూన్ 2,ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో భాగ్యనగరంలో నిర్వహించే పాఠశాలల అభివృద్ధి విద్యా బోధన విధానం ప్రదర్శించడానికి ఉత్తమ ఉపాధ్యాయుడిగా చిన్నశంకరంపేట మండలం మిర్జాపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు ఎంపికైనట్లు మండల విద్యాదికారి పుష్పవేణి తెలిపారు. జిల్లా పాలనాధికారి చైర్మన్‌గా వ్యవహరించిన కమిటీ నుండి మండలానికి చెందిన ఉపాధ్యాయుడు ఎంపిక ఆహ్వానం గర్వకారణమన్నారు. పలు పాఠశాలల ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

## గంజాయి మాదకద్రవ్యాలపై గట్టి నిఘా

### నర్సాపూర్ ఎక్సైజ్ సీఐ ముస్తఫా

**నర్సాపూర్ జూన్ 2, ప్రభాతవార్త:** నర్సాపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి మత్తు పదార్థాల కోసం గట్టి నిఘా వేశామని ఇందుకోసం సిబ్బందిచే రూట్‌వాచ్‌చేసి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని నర్సాపూర్ ఎక్సైజ్ సిఐ ముస్తఫా తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతు ఎవరైనా గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు కలిగివున్న రవాణా చేస్తున్న చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఇటీవల ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించి తూప్రాన్ లో మూడుసార్లు గంజాయిని పట్టునఒరి బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మాదకద్రవ్యాలపై రూట్ వాచ్ తో గట్టిగా నిఘా చేస్తున్నట్లు తెలిపారు. ముగ్గురు ఎక్సైజ్ ఎస్సైలు మూడు బృందాలుగా ఏర్పడి ఉదయం సాయంత్రం రూట్ వాచ్‌చేసి వాహనాలు తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.అంతేగాక కల్లు దుకాణాలను, కల్లు డిపోలను సైతం తనిఖీలు చేస్తున్నామని తెలిపారు. ఎవరికైనా మాదక ద్రవ్యాలు కలిగి ఉన్నట్లు, రవాణాచేస్తున్నట్లు తెలిస్తే సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ముస్తఫా తో పాటు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ బియ్యం సరఫరాలో జాప్యం..

**నర్సాపూర్ జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌కార్డు లబ్ధిదారులకు మూడు నెలలకు బియ్యం ఇవ్వాలని నిర్ణయించింది. ఈమేరకు ప్రభుత్వంనుండి రేషన్‌కార్డుదారులకు మూడు నెలలకు సరిపడా బియ్యంను రేషన్ డీలర్లకు అందజేసింది. అయితే నర్సాపూర్‌లో రేషన్ డీలర్ వద్ద రేషన్‌కార్డు దారులు బారులు తీరగా బియ్యం సరఫరా చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఇందుకు ప్రధాన కారణం వేలిముద్రలు పని చేయకపోవడం. సర్వర్ పనిచేయకపోవడం వల్ల బియ్యం సరఫరాలో జాప్యం జరుగుతుందని అన్నారు.ఈ మేరకు మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి తీసుకుపోవడంవల్ల కార్డుదారులకు చాలా ఆలస్యం అవుతుందని రేషన్ షాపుల వద్ద వారు పడిగాపులు కాయవలసి వస్తుందని రేషన్ కార్డుదారులు తెలిపారు.ప్రభుత్వ అధికారులు 3 నెలల బియ్యం సరఫరాలో ప్రత్యామ్నాయంగా ఏదైనా ఏర్పాట్లు చేసి లబ్ధిదారులకు బియ్యం పంపిణీని సరఫరా తొందరగా చేసేందుకు చర్యలు తీసుకోవాలని రేషన్‌కార్డు దారులు కోరుతున్నారు.

## తల్లిదండ్రుల మృతితో అనాథలైన చిన్నారులు

**గజ్వేల్ టౌన్, జూన్ 2 (ప్రభాతవార్త):** సంవత్సరం క్రితం తల్లి అనారోగ్యంతో మృతి చెందగా తండ్రి కూడా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడంతో వారి కుమారులు ఇద్దరూ అనాథలుగా మారారు. గజ్వేల్ పట్టణంలోని మల్లన్నసాగర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన రమేష్ భార్య సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. వారికి ఇద్దరు కుమారులు కాగా ఒకరు 9 సంవత్సరాలు, మరొకరు 6 సంవత్సరాలు. పేద కుటుంబానికి చెందిన రమేష్ ఏదో ఒక పని చేసుకుంటూ పిల్లలను పోషిస్తుండగా అతని ఆరోగ్యం దెబ్బతినడంతో మంచి వైద్యం పొందలేక మృతిచెందాడు. ఇద్దరు పిల్లలు అనాథలు కావడంతో వారి బాధను చూసి గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామపెద్దలు, నాయకులు, యువజన సంఘాల వారు తోచిన సహాయం అందించి అంత్యక్రియలు జరిపించారు. దాతలు ఎవరైనా ఈ చిన్నారులను ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న బానుక నర్మద తదితరులు

**కంటోన్మెంట్, జూన్ 2 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 6వ వార్డులో జవహర్ రైల్వే కాలనీలో కంటోన్మెంట్ బోర్డ్ నిధులు రూపాయలు 13 లక్షలతో సీసీ రోడ్ నిర్మాణ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మాట్లాడుతూ గతంలో కూడా బానుక నర్మద ఉపాధ్యక్షురాలుగా ఉన్నపుడు తమ కాలనీలో చాలా వరకు అభివృద్ధి పనులు చేపట్టారని, ఇపుడు మళ్ళీ వారే తిరిగి అదే హోదాలో కాలనీ అభివృద్ధి పనులు శంకుస్థాపనకు రావడం చాలా హర్షణీయమని కొనియాడారు. అనంతరం బానుక నర్మద మాట్లాడుతూ గతంలో కాలనీకి సంబంధించిన రోడ్లు, డ్రైనేజ్, బోర్వెల్ వేయించామని, రాబోయే రోజుల్లో కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు సంబంధించి మన స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి హాల్ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు జెబర్ సి మెహెర్ ప్రసాద్, జగన్నాథం, సుధాకర్ రెడ్డి, బి.మహేష్, సీతారామ్ శెట్టి కుమార్, పిఎమ్ రమేష్, జ్యోత్స్న, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు




ఆస్ట్రేలియాలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమ వారం ఆస్ట్రేలియాలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో కేసీఆర్ పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఉదయ్ సింహారెడ్డి, సతీష్ పులిపాక, కత్తుల వినోద్, హర్ష, సాయికృష్ణ కల్లకుంట, తెలుగు ఎన్.ఆర్.ఐ.లు పాల్గొన్నారు.

## తెలంగాణ అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పాలి

**సికింద్రాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో తెలంగాణా అమర వీరుల స్మారక స్థూపాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు జరపాలని తెలంగాణా ఉద్యమకారుల సమితి ఛైర్మన్ బండి రమేష్ సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ వినతి పత్రాన్ని సోమవారం పద్మారావు గౌడ్‌కు సీతాఫలమండిలోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో ఆయన అందించారు. తార్నాక ఇఫ్లూ కూడలి మధ్య స్మారక స్థూపం ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని బండి రమేష్ తెలిపారు. ఈ అంశంపై సంబంధిత అధికారులతో సంప్రదించి తగిన నిర్ణయం తీసుకుంటామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు.

## పేదలకు నాణ్యమైన విద్యను అందించాలి : శ్రీధర్

**అడ్డగుట్ట, జూన్ 2 ప్రభాతవార్త:** విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని శ్రీ సరస్వతీ విద్యాలయం వ్యవస్థాపకులు తానీషా, కరస్పాండెంట్ ఎల్.శ్రీధర్, ప్రిన్సిపాల్ ఎల్. వాసవిలు తెలిపారు. సోమవారం అడ్డగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కూల్‌ను వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జి.హంసరాజ్, గెల్లు ఉదయ్ యాదవ్, శివలింగం, గంబీరావ్‌పేట్ ఎసాయన్న, ప్రముఖ జర్నలిస్టులు ఇప్పల రాములు, బాల నర్సింహ్మ, రాజు, కె.సాగర్ బాబు, ప్రవీణ్, అనీల్, నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమంలో న్యాయవాదులది కీలకపాత్ర

**-తెలంగాణ అడ్వకేట్ జెఏసి కన్వీనర్, రాష్ట్ర గ్రామ పంచాయత్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి**



ర్యాలీ నిర్వహిస్తున్న తెలంగాణ న్యాయవాదులు

**ముషీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించారని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయత్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు పులిగారి గోవర్ధన్‌రెడ్డి గుర్తు చేశారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సిటీ సివిల్‌కోర్టు, హైకోర్టు రంగారెడ్డి జిల్లా కోర్టులలో న్యాయవాదులు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. సిటీ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న న్యాయవాదులను సత్కరించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదులం పాలుపంచుకుని, ఉద్యమకారులకు అండదండగా నిలబడి, కుల మతాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ చరిత్రలో మాకంటూ ఒక స్థానాన్ని ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు మార్గదర్శకులుగా నిలబడినందుకు గర్వపడుతున్నామని అన్నారు. అనంతరం జాతీయ జెండాలు చేతబట్టి సిటీ సివిల్ కోర్టు నుండి హైకోర్టు వరకు ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకలలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్‌కుమార్, కార్యదర్శి అజయ్, న్యాయవాదులు మానిక్‌ప్రభు, తిరుమల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త: ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేరేలా బాగా పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, జాతీయజెండా ఆవిష్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా మానవత దృక్పథంతో పనిచేస్తున్న జిల్లా అధికారులు, ఉద్యోగులు అభినందనీయులని ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని, డాక్టర్ జి ముకుంద రెడ్డి, డిఆర్ఓ ఈ. వెంకటాచారి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**అడ్డగుట్ట, జూన్ 2 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికి వివిధ విభాగాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సూచించారు. సోమవారం అడ్డగుట్ట తుకారాంగేట్‌లోని షిరిడి సాయిబాబా హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని, మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావ్, జల మండలి డిజిఎం విద్యా సాగర్, ఏఈలు శ్రవంతి, క్రిష్ణయ్య, గ్రేటర్ మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, మహం కాలి జిల్లా బిజెపి అధ్యక్షుడు భరత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి



అడ్డగుట్టలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మేకల సారంగపాని, అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్‌రెడ్డి, బిజెపి అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య, సీనియర్ నాయకులు గెల్లు ఉదయ్ యాదవ్, సి.హెచ్. కన్నాభిరామ్, వి.నర్సింగ్ రావ్, క్రిష్ణ, శివాజీ, రాజారావ్, గంబీరావ్‌పేట్ సాయన్న, హంసరాజ్, కళావతి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండాలక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

**-రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:**
కొండాలక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ పార్టీలకు చెందిన నేతలు, ప్రజా సంఘాల నాయకులు సచివాలయం ఎదురుగా జలదృశ్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ జాతిపితగా బాపూజీ ని ప్రకటించాలని రాష్ట్రంలోని కోట్లాదిమంది ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా ప్రకటించి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించాలని ఆయన కోరారు. ముఖ్యంగా భారతదేశ స్వాతంత్రోద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో బాపూజీ ని మించిన త్యాగాలు చేసిన వారు మరొకరు ఉండరు అని ఆయన వివరించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపితగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ని సంబోధించడం అంటే చాలా గొప్పదని ఆ విషయం త్వరలో సాకారం కావాలని కోరుకున్నారు. ఈవిషయంలో ముఖ్యమంత్రితో మాట్లాడి ఆచార్య కొండా లక్ష్మణ్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జసత్యం, రాపోలు జ్ఞానేశ్వర్ తదితరులు

బాపూజీని జాతిపితగా ప్రకటించేందుకు తనవంతుగా కృషి చేస్తానని మాట ఇచ్చారు. బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ భౌగోళిక తెలంగాణ వచ్చింది కానీ సామాజిక తెలంగాణ రాలేదని సామాజిక తెలంగాణ సాధించినప్పుడే కొండా లక్ష్మణ్ బాపూజీకి నిజమైన నివాళులు అని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ప్రతినిధులు పెద్ద జగదీష్ ప్రధాన కార్యదర్శి, ప్రొఫెసర్ తడక యాదగిరి, స్వాతిన్ రవికుమార్, జిల్లా నరేందర్, అన్ని ప్రజా సంఘాలు ఉద్యమ సంఘాలు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు చేసినందుకు చైర్మన్ రాపోల్ జ్ఞానేశ్వర్ గారు కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే బాపూజీ చరిత్రను పాఠ్యపుస్తకాంశాల్లో చేర్చాలనిఆయనకు భారతరత్న పురస్కారాన్ని కూడా అందించాలని బాపూజీ విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంచిర్యాల జిల్లాలో ఏదేని ఒక జిల్లాకు బాపూజీ జిల్లాగా నామకరణం చేయాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయాలి


**-హైడ్రా కమిషనర్ రంగనాథ్**



హైడ్రా పోలీస్ స్టేషన్ ముందు జెండా ఎగరవేస్తున్న కమిషనర్ ఎ.వి రంగనాథ్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, లక్ష్యాలకు అనుగుణంగా మన అందరం కలిసి పని చేయాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ఎన్నో కలలు గని ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామని ఆ కలలు సాకారం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని కోరారు. ఈమేరకు సోమవారం హైడ్రా కార్యాలయం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో రంగనాథ్ పాల్గొని ప్రసంగించారు. ఔటర్ రింగు రోడ్డు వరకూ పరిధిని నిర్దేశించి హైడ్రాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చెరువులు, నాలాలు, ప్రభుత్వ, ప్రజా ఆస్తులను పరిరక్షించడంతో పాటు.. ప్రకృతి వైపరీత్యాలలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలకు అండగా ఉండేలా పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. ఆ దిశగా అందరూ కలిసి పని చేయాలని సూచించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారని రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర గీతం చాటి చెబుతోందని ఆలక్ష్యాలు నెరవేరేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.

## న్యాయవాదుల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ



సిటీ సివిల్ కోర్టులో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

**హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన మారణకాండలో అమరులైన వారి ఆత్మ శాంతి కోసం, ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న భారత సైనికులకు సంఘీ భావంగా సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల భారీ ర్యాలీ నిర్వహించారు. నాంపల్లిలోని సిటీ సివిల్ కోర్టు నుంచి బయలుదేరి పురాని హవేలీ రాష్ట్ర హైకోర్టు వరకు తిరంగా ర్యాలీ కొనసాగింది. భారత్ మాతాకీ జై, హిందుస్థాన్ జిందాబాద్, ఇండియన్ ఆర్మీ జిందాబాద్, అమరవీరులకు జోహార్లు అంటూ న్యాయవాదులు ర్యాలీలో నినాదాలు చేశారు. తదనంతరం ర్యాలీని ఉద్దేశించి సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.అజయ్ మాట్లాడుతూ పహల్గాంలో అమాయక ప్రజలను ఉగ్రవాదులు ఊచకోత కోయడం అత్యంత అమానుషమని అని విచారాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల రాక్షస చర్యను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదులను ఉక్కు పాదంతో అణిచివేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి, భారత సైన్యానికి వారు అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకలు



**అత్తాపూర్ జూన్2, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగాయి. రాజేంద్రనగర్ లోని పిజెటిఎయూ పరిపాలన భవనం ఆవరణలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులని ఉద్దేశించి జానయ్య ప్రసంగించారు. అందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పవిత్రమైన రోజున విశ్వవిద్యాలయం రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన మూల విత్తనాలని పంపిణీ చేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వివరించారు. దాదాపు అన్ని జిల్లాల్లో మంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకి ప్రధాన పంటల మూల విత్తనాలను అందించనున్నారని జానయ్య తెలిపారు. రాష్ట్రంలో సుమారు సగం జనాభా కి సేవ చేసే అవకాశం విశ్వవిద్యాలయానికి దక్కిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతంగా సాగుతుందని జానయ్య తెలిపారు. వచ్చే ఏడాది విశ్వవిద్యాలయం తరఫున మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టి రైతాంగానికి సేవలందించడానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేద్దామని అల్దాస్ జానయ్య బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకి పిలుపునిచ్చారు.

## జీడిమెట్లలో స్టాక్‌మార్కెట్ ఘరానా మోసం

**-ఒకరు అరెస్టు.. మరొకరి కోసం గాలింపు**

**కుత్బుల్లాపూర్, జూన్2 ప్రభాతవార్త**

స్టాక్ మార్కెట్‌లో అత్యధిక లాభాలు ఆర్జించొచ్చంటూ ఘనారా మోసానికి పాల్పడిన సెగ్విన్ ఛాటింగ్ మార్కెట్ కంపెనీ పేరుతో మోసానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తుల్లో స్వాతి(26)ను జీడిమెట్ల పోలీసులు అట్టకేలకు అరెస్టుచేశారు. ఈ కేసులో ఇద్దరు ముద్దాయిలుకాగా స్వాతి, బాలాజీలు నేరానికి పాల్పడినట్లు ఫిర్యాదులు అందాయి. వీరిలో స్వాతిని జీడిమెట్ల పోలీసులు శనివారం అదుపులోకి తీసుకుని విచారించారు. అయితే మొదట తనకు ఏపాపం తెలియదంటూ బుకాయించినా చివరికి ఆమెను నిందితులుగా గుర్తించిన పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. పెంగ్విన్ సెక్యూరిటీస్‌మార్కెటింగ్ చాటింగ్ కంపెనీ మొత్తం 150 బాధితుల నుండి ఒక్కొక్కరివద్ద లక్ష రూపాయల నుండి కోటి రూపాయల వరకు అధికవడ్డీపేరుతో మోసానికి పాల్పడిన సంగతి విధితమే. అయితే గత వారం రోజులుగా బాధితుల ఫిర్యాదు మేరకుగాలింపు చర్యలను చేపట్టిన జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ నాయకత్వంలో ఎట్టకేలకు స్వాతిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా భావిస్తున్న బాలాజీ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు పూర్వాపరాలు పరిశీలించి కేసును నగరంలోని ఎకనామికల్ అఫెన్స్ వింగ్‌కు బదిలీ చేస్తున్నట్లు జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ విలేకరులకు తెలిపారు. సుమారు ఆరున్నర కోట్ల రూపాయల మోసం జరిగినట్లు సుమారు 1500 మంది బాధితులు కాగా కేవలం 13మంది నుండి మాత్రమే లిఖితపూర్వక ఫిర్యాదులు అందినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున ఆర్థిక లావాదేవీల వ్యవహారాలకు సంబంధించి నగరంలోని ఇఒడబ్ల్యు విభాగానికి కేసు బదిలీ చేస్తున్నట్లు గడ్డంమల్లేశ్ తెలిపారు. ఈమేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుంచి గండిపేట మండలంలో రెవెన్యూ సదస్సులు

**- గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి**

**నార్సింగి, జూన్ 2 ప్రభాతవార్త :** నేటి నుంచి గండిపేట మండలంలో "రెవన్యూ సదస్సులు" నిర్వహించడం జరుగుతుందని, భూముల విషయంలో ఇబ్బందులున్న వారు ఈ దస్సులకు హాజరై శాశ్వత పరిష్కారం చేయించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన "భూ భారతి" చట్టం అమలులో భాగంగా ఈ నెల 3.వ,తేదీ నుంచి జూన్ 13.వ,తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ రోజు ఉదయం 9.గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ సదస్సులు జరుగుతాయని, ఇక్కడికి వచ్చి బాధిత ప్రజలు తమ ఫిర్యాదులు చేసుకోవచ్చన్నారు. శాశ్వత పరిష్కారం చేసేందుకే ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలంతా ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ నెల 3.వ,తేదీన ఖానాపూర్, గునుగుర్తి గ్రామాలకు సంబంధించిన సదస్సు ఖానాపూర్ రైతు వేదిక వద్ద, అలాగే కిస్మత్‌పూర్‌లో వార్డు ఆఫీసులో జరుగుతుందన్నారు. 4.వ,తేదీన గండిపేట, హిమాయత్ సాగర్‌లలోని వార్డు కార్యాలయాల్లో, 5.వ,తేదీన కోకాపేట్ కమ్యూనిటీ హాల్, పీరంచెరువు వార్డు కార్యాలయం, 6.వ, తేదీన నార్సింగి వార్డు కార్యాలయం, గంధంగూడ ప్రాథమిక పాఠశాలలో, 9.వ,తేదీన నెక్‌నాంపూర్, అలిజాపూర్ సభలు నెక్‌నాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో, బైరాగిగూడ కమ్యూనిటీ హాల్‌లో, 10.వ,తేదీన పుప్పాలగూడ కమ్యూనిటీ హాల్‌లో, హైదర్షాకోట్ ప్రభుత్వ పాటశాలలో, 11.వ,తేదీన వట్టినాగులపల్లి వార్డు కార్యాలయం, బండ్లగూడ, సికిందర్‌గూడ, జానీబేగం ప్రాంతాలకు వార్డు కార్యాలయంలో, 12.వ,తేదీన మణికొండ జాగీర్, మణికొండ కల్స, పోకలవాడ, పంజం షాజమాల్ బౌలి, మక్తా కౌర్ అలీ ప్రాంతాలకు మణికొండ కమ్యూనిటీ హాల్ లో, దర్గా కలీజ్‌ఖాన్ ప్రభుత్వ పాఠశాలలో, 13.వ,తేదీన మంచిరేవుల పాత పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వివరించారు.

## కాంగ్రెస్ పాలనలో ఏ రంగం కూడా సంతోషంగా లేదు : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:**
తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్ పేట, బాగ్ అంబర్ పేట తదితర డివిజన్లలో పార్టీలకతీతంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జాతీయ జెండాను ఎగరవేశారు. దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ.. కేసీఆర్ కృషి, పట్టుదల ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్న సమయంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దివాలా తీస్తుందని విమర్శించారు. దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిపాలన అయోమయంగా ఉందని, ఇది ప్రజా పాలన కాదని ప్రజలను ఇబ్బంది పెట్టే పాలన అని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఏ రంగం వారు కూడా సంతోషంగా లేరని అభిప్రాయపడ్డారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు.




ఫీవర్ ఆస్పత్రి చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

## మాభూములు మాకు ఇప్పించండి.. పరిశ్రమలు పెట్టుకుంటాం

**-సిఎంకి హైదరాబాద్ హైటెక్ టెక్స్టైల్ పార్కు సంక్షేమ సంఘం వినతి**

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:**
తమ భూములను తమకు అప్పగిస్తే అక్కడ పరిశ్రమలు పెట్టి పదిమందికి ఉపాధి కల్పిస్తామని అందుకు ప్రభుత్వం చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని హైదరాబాద్ హైటెక్ టెక్స్టైల్ పార్కు సంక్షేమ సంఘం సిఎం రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు గజం శ్రీరాములు చిలుక రవి, మామిడాల సురేంద్రలు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కొల్లూరు మండలం, చేగూరు గ్రామంలో 142 ఎకరాల భూమిని 2003లో పేద పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తాము కొనుగోలు చేశామన్నారు. మొత్తం 108 మందికి పైగా ఉన్న సభ్యులకు వెయ్యి, రెండు వేలు, నాలుగు వేల గజాల చొప్పున స్థలం కేటాయించారన్నారు. అయితే పార్క్ మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రప్రభుత్వం రూ.12కోట్లు రాష్ట్ర ప్రభుత్వం రూ.1.10 కోట్లు ఇవ్వగా ఈ డబ్బుతో హెచ్ఐటిపి చైర్మన్, డైరెక్టర్లు కలిసి సంబంధిత భూమిలో షెడ్డులు నిర్మించి మిగతా డబ్బు దండుకొన్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ రాయితీ కోసం సభ్యులకు భూమిలో వాటా ఇవ్వలేమని, షేర్లు ఇస్తున్నామని నమ్మబలికారని కేంద్రానికి షేర్లు ఇచ్చామని చెప్పి కేటాయింపులు కాగితాలకే పరిమితం చేశారన్నారు. ఇలా రాయితీలు దండుకోవడంతో కేంద్రప్రభుత్వరంగ సంస్థ పార్క్ భూములను నిషేధిత భూములుగా పరిగణించడం జరిగిందన్నారు. అయినా ఆభూమిని విక్రయించారని ఆరోపించారు. ఇదే క్రమంలో 2012లో అప్పటి సిఎం కెసిఆర్ బందువును రంగంలోకి దింపి రూ.23కోట్లకు విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకుని పార్క్ పేర్లను బదిలీ దేశారని ఆరోపించారు. ఒక పథకం ప్రకారం పార్క్ సభ్యులను మోసం చేసేందుకు భారీ ఎత్తున కుట్ర జరిగిందని కనుక సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకొని దీనిపై విచారణ జరిపి టెక్స్టైల్ పార్కులో సభ్యులకు స్థలాలు కేటాయించి టెక్స్టైల్ రంగాన్ని ముందుకు సాగేలా చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సభ్యులు ఇంజమూరి శ్రీనివాస్, ఎ. పు పురుషోత్తం, వెంకటరమణ, ఉప్పల శుకరయ్య తదితరులు పాల్గొన్నారు.





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

## యువతికి పుస్తె మెట్టెలు అందజేత



**చౌడాపూర్ ,జూన్ 2 ,ప్రభాతవార్త :** చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన ముద్దంగుల నర్సమ్మ, యాదయ్య దంపతుల కుమార్తె శిరీషకు ఈనెల 5 వ తేదీన వివాహం నిశ్చయమైంది..మందిపాల్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు సుగంశెట్టి మహేష్ సహకారంతో, విషయం తెలుసు కున్న హైదరాబాద్ గాయత్రినగర్ , శివబిల్డర్స్ యజమాని కటకం వాసు, శ్వేత దంపతులు యువతిని వారి ఇంటికి పిలిపించి పుస్తె మెట్టెలు, చీర అందించారు.. పేద కుటుంబాలకు చెందిన యువతులు, అవసరమున్న వారి వివాహానికి మా వంతు సహకారం అందిస్తున్నామని వాసు దంపతులు తెలిపారు. మహేష్,సాయి,కేశవులు,చెన్నయ్య, లడ్డు,శ్రీను యువతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా రాజి రెడ్డి



**చౌడాపూర్ జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభావంతమైన సేవలకు గాను అందించే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో చౌడపూర్ మండల కేంద్రం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎన్. రాజిరెడ్డి సోమవారం నాడు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి , తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. చౌడపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, పంచాయతీ విభాగంలోని పలు అంశాలలో ఆయన చేసిన ప్రతిభావంతమైన సేవలను గుర్తిస్తూ, పంచాయతీ అభివృద్ధి పట్ల, విధి నిర్వహణపై రాజిరెడ్డి చేసిన కృషిని గుర్తిస్తూ పంచాయతీ కార్యదర్శుల విభాగంలో మండల కేంద్రం నుంచి ఉత్తమ ప్రతిభావంతమైన సేవలకు గాను, అధికారులు రాజిరెడ్డిని ఎంపిక చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రశంసాపత్రం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, చేసిన సేవలను గుర్తించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.. గ్రామ ప్రజల సహకారంతో గ్రామానికి మరిన్ని సేవలు అందిస్తానని అన్నారు.. పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డిని పలువురు మండల అధికారులు, నాయకులు ,గ్రామ ప్రజలు అభినందించారు.

## గొల్లపల్లి వద్ద రైలు పట్టాలపై యువకుడి ఆత్మహత్య

**శంషాబాద్. జూన్ 2. ప్రభాతవార్త :**
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు రైల్వే పట్టాలపై అడ్డంగా పడుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ప్రాంతంలో తీవ్ర సంచలనం సృష్టించిన ఈ సంఘటన సోమవారం సాయంత్రం గొల్లపల్లి వద్ద జరిగింది. హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి గొల్లపల్లి వెళ్లే దారిలో ఉన్న రైల్వే ట్రాక్ పై మృతదేహం పడి ఉండడాన్ని గమనించారు. ఉందా నగర్ రైల్వే స్టేషన్ తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ లో మధ్యలో ఈ సంఘటన చోటు చేసుకున్నది. శంషాబాద్ లోని ఓ కౌన్సిలర్ వద్ద గతంలో డ్రైవర్ గా పనిచేసిన మహేష్ అనే 26 సంవత్సరాలు యువకుడు సోమవారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొత్తపల్లి మల్లేష్ కుమారుడు మహేష్ రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకోవడంతో ఓ కాలు. తలభాగం పూర్తిగా తెగిపడింది. అతని ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉన్నది.

## వైవాహిక జీవనానికి శుభ ప్రదం ఆధ్యాత్మిక సంస్కారం

**చిక్కడపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:**
ఆధ్యాత్మిక సంస్కారం వైవాహిక జీవనానికి శుభ ప్రదం అని వక్తలు కీర్తించారు. అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో సాంస్కృతిక,ఆధ్యాత్మికవేత్త, సినీ సేవా అంతర్జాతీయ ప్రముఖులు సంస్కృతిరత్న కె ధర్మా రావు,సూర్య కుమారి ధర్మారావుల స్వర్ణోత్సవ వేడుక సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన క్షేత్రాలు తిరుమల, యాదాద్రి అర్చక స్వాములు రవిచంద్ర దీక్షితులు, నల్లంతిగల లక్ష్మీ నర్సింహా చారి తదితరులు వేద ఆశీర్వచనం చేశారు. దైవచింతన,ఆధ్యాత్మిక నడవడికలు మానవ వైవాహిక జీవితాన్ని, సుసంపన్నం చేస్తాయన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని ధర్మారావు 64 సంవత్సరాలుగా సంఘానికి బహుముఖంగా ,అంతర్జాతీయంగా విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తి అని కొనియాడారు. సమావేశంలో అన్నమాచార్య భావనావాహిని వ్యవస్థాపకులు పద్మ శోభారాజు, మృదంగ సామ్రాట్ పద్మ శ్రీ డా యల్లా వెంకటేశ్వర రావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, గేయరచయిత,తదితరులు పాల్గొని అభి నందించారు.

# ఊరూరా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన పద్మా దేవేందర్‌రెడ్డి

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జునగౌడ్, బట్టి జగపతి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడే జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేశారు. జై తెలంగాణ అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హవేలి ఘనపూర్ మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, కొకన్వీనర్లు కృష్ణగౌడ్, లింగారెడ్డి, జుబేర్‌అహ్మద్, మెదక్,హవెలిఘనపూర్ శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజాగౌడ్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి. రాజు,మాజీ కౌన్సిలర్లు విశ్వం జయరాజ్,ఆర్ కె. శ్రీనివాస్, చంద్రకళ, మాయ మల్లేశం, రబ్బి.దివాకర్, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ లు బాల గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి మరియు మెదక్ నియోజకవర్గంలోని మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, పట్టణ,మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బొక్కస్‌గావ్‌లో...**

**సిర్గాపూర్, జూన్ 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొక్కస్‌గావ్‌లో సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గుండు వెంకటరాములు జాతీయ జండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.తెలంగాణ అమరవీరులను స్మరించుకున్నారు.

**చిన్నశంకరంపేటలో...**



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి

**చిన్నశంకరంపేట, జూన్ 2,ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం మండలవ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. సోమవారం చిన్నశంకరంపేటలోని అమరవీరుల స్థూపంవద్ద మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నాయకులు రాజు, సత్యనారాయణగౌడ్, లక్ష్మారెడ్డి, వెంకటేశంలు ఘనంగా నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మన్నన్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో దామోదర్, వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఏవో లక్ష్మీ ప్రవిణ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు.

**నర్సాపూర్‌లో...**



జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిఫల్ కమిషనర్ తదితరులు

**నర్సాపూర్, జూన్ 2, ప్రభాతవార్త:** పట్టణంలో తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. నర్సాపూర్ జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి ఎం.హెమలత, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కే మహిపాల్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణారావు, మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు తో పాటు ఎంపీడీవో మధులత, మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ తారాసింగ్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గౌరీశంకర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, బిజెపి కార్యాలయంలో బిజెపి నాయకులు, హనుమంతపూర్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జై తెలంగాణ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ స్వీట్లు పంచి పెట్టారు.

**శివ్వంపేటలో...**

**శివ్వంపేట, జూన్ 2 (ప్రభాతవార్త) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



జెండా ఎగరవేస్తున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్

పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో జెండాను ఎగరవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. తహసిల్దార్‌కార్యాలయం వద్ద తాసిల్దార్ కమలాద్రి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై మధుకర్‌రెడ్డి, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రమణగౌడ్ జెండాను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య, మాజీ ఉపసర్పంచ్ పద్మావెంకటేష్, నాయకులు బాసంపల్లి రామాగౌడ్, బాసంపల్లి పోచగౌడ్, వంజరి కొండల్ పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవిన్యూ సదస్సులు-తహసీల్దార్

జహీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త: ఈ నెల 3వ తారీఖు నుంచి 20వ తేదీ వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో భూ భారతిపై రెవిన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దశరథ్ పేర్కొన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దశరథ్ మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే రెవిన్యూ సదస్సుల్లో రైతులకు సంబంధించి ఏమైనా భూ సమస్యలు ఉంటే సదస్సు దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుకోవాలన్నారు.ఆగస్టు 15వ తేదీలోగా రైతులు చేసుకున్న ధరఖాస్తులను పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

## పుస్తెలు, మెట్టెల బహూకరణ

**సిద్దిపేట అర్బన్, జూన్ 2, ప్రభాతవార్త :** సిద్దిపేట వాసవీ, వనిత క్లబ్, వాసవి యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పాల్తి అనసూయ రవీందర్ ఆర్థిక సహాయంతో సోమవారం మిరుదొడ్డి మండలం అందె గ్రామానికి చెందిన పేద వధువు వివాహానికి పుస్తెమెట్టెలు, గాజులు,చీరన అందజేశారు. కార్యక్రమంలో ఆయా క్లబ్‌ల ప్రతినిధులు గంప కృష్ణమూర్తి, కైలాసం, నేతి వేణు, రాజేంద్రప్రసాద్, అంజుకుమార్, పార్వతి, లత, మోనయ్య, సత్యనారాయణ, చిగుళ్లపల్లి ధనలక్ష్మి, ఎర్రం శివశంకర్ పాల్గొన్నారు.



సిద్దిపేటలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



కొమురవెల్లి దేవాలయ కార్యాలయంలో



పాములపర్తిలో...



గజ్వేల్ మున్సిపల్ కార్యాలయంలో....

**సిద్దిపేట రూరల్/కొమురవెల్లి జూన్ 2, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లాలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలను ఊరూరా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

**జిల్లా కలెక్టరేట్‌లో...**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అధికారులు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్జ్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, కలెక్టరేట్ ఎవో అబ్దుల్ రెహమాన్, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సీపీ కార్యాలయంలో..**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సీపీ కార్యాలయంలో ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో..**

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ సంబురాలను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు ఆధ్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పూజల గోపికృష్ణ, మద్దుల సోమేశ్వర్ రెడ్డి, సాకి అనంద్, కలీం, మహేందర్‌యాదవ్, ముద్దం లక్ష్మీ, మంద పాండు, ఎర్ర మహేందర్, సాంబమూర్తి, సతీష్‌గౌడ్, మార్క పద్మ,షాబుద్దీన్, యాదగిరి పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ కార్యాలయంలో...**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే,పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కారు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణు గోపాల్‌రెడ్డి, రాధాకృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**

మండల పరిధిలోని అయా గ్రామాల్లో తెలంగాణ అవతరణ ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కార్యాలయం, తహశీల్దార్, ఎంపిడిఓ, పోలీసు స్టేషన్, ప్రభుత్వ పాఠశాలలోపాటు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలల్లో జాతీయ జెండాలను అవిష్కరించారు. కొమురవెల్లి దేవాలయ కార్యాలయంలో ఈవో అన్నపూర్ణ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ,ఎంపిడిఓ కార్యాలం ఎదుట ఎంపిడివో తదితరులు జాతీయ జెండాలను అవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట సీపీఐ కార్యాలయంలో..**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సీపీఐ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ జాతీయ జెండాను అవిష్కరించారు. ఎంతో మంది అమరవీరుల పోరాటం, త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్, శంకర్, జనార్ధన్, బన్సీలాల్, చంద్రం, నరేష్, ప్రసన్నకుమార్, సంపత్, రామనకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్ నియోజకవర్గంలో...**

**హుస్నాబాద్ టౌన్, జూన్ 2, ప్రభాతవార్త**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవేడుకలు సోమవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాంమూర్తి, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్ధార్, ఎసిపి కార్యాలయంలో ఎసిపి సదానందం, పోలీస్ స్టేషన్‌లో సీఐ కోండ్ర శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో,ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ పవన్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ రమేష్‌రెడ్డి, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో బండారు మనీల, వ్యవసాయ మార్కెట్ కమిటీలో మార్కెట్ కమిటి చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి , సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఇంచార్జ్ సబ్ రిజిస్టార్ రవి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, సిపిఐ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ , బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు శంకర్‌బాబు, బిఎస్పి కార్యాలయంలో పచ్చిమట్ల రవిందర్‌గౌడ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, జూన్ 2 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో సోమవారం వేడుకలను వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ దామోదర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపిడిఓ అశోక్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయాధికారి వసంత రావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు కనకయ్యగౌడ్, గ్రామపంచాయతీల వద్ద ప్రత్యేకాధికారులు పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశంగౌడ్, వంటిమామిడి ఏఎంసి డైరెక్టర్లు ర్యాకం యాదగిరి, పత్తి నర్సింలు, సంతోష్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రవి పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్, జూన్ 2 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. గజ్వేల్ మున్సిఫ్ కోర్టు వద్ద, ఏసిపి కార్యాలయం వద్ద ఏసిపి నర్సింలు, మార్కెట్ యార్డులో కార్యదర్శి జాన్‌వెస్లీ, ఇందిరాపార్కు చౌరస్తా వద్ద కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఐటిసిలో ఆర్డీఓ చంద్రకళ, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గోల్కొండ నర్సయ్య, వివిధ పార్టీ కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కొండపాకలో...**

**కొండపాక, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ అవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం కొండపాక, కుకునూరుపల్లి మండలాల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాలవద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపిడిఓ, తహసీల్దార్ పిహెచ్‌సిలు, అంగన్‌వాడి కేంద్రాల్లో అయా శాఖల అధికారుల జెండాను ఎగుర వేశారు.



జవాన్ రామస్వామిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి

## జవాన్ రామస్వామికి సన్మానం

**దుబ్బాక, జూన్ 2, ప్రభాతవార్త :** దేశ సరిహద్దులో విధులు నిర్వహిస్తున్న జవాన్ రామస్వామి సెలవుపై స్వగ్రామమైన భూంపల్లి అక్బర్‌పేట మండలం చౌదరపల్లికి రావడంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి స్వగృహంలోశాలువాతో ఘనంగా సత్కారించారు. కబ్జాకు గురైన జవాన్ రామస్వామి భూమిని తిరిగి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

## కిష్టాపూర్ బిఆర్ఎస్‌లో వర్గపోరు

**-నువ్వానేలా అంటూ జండావిష్కరణ**

**కొల్చారం, జూన్ 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టాపూర్‌లో బిఆర్ఎస్ పార్టీలో వర్గపోరు ఏర్పడింది. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని జండాను ఆవిష్కరించే కార్యక్రమంలో నేనంటే నేనంటూ జండాను ఆవిష్కరించేందుకు పోటీపడ్డారు. పార్టీ నాయకులు రెండుగా విడిపోయి జాతీయ జండాలను ఎవరికి వారు ఆవిష్కరించుకు న్నారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి జాతీయ జండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్య క్రమంలో కిష్టాపూర్ ఆలయ కమిటి మాజీ చైర్మన్ గంధం కుమార్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మాల సుధాకర్, పసుల మల్లేశం, పసుల నర్సింలు, కాజిపల్లి ఏసు, కమ్మరి గాలయ్య, అక్కే పాపయ్య, కారె కిష్టయ్య, అక్కే యాదగిరి పాల్గొన్నారు.



కిష్టాపూర్‌లో జండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

## కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

**గజ్వేల్, జూన్ 2 (ప్రభాతవార్త):** కార్మికుల సంక్షేమమూ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6,7 వార్డుల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ ఆధ్వర్యంలో తూంకుంట నర్సారెడ్డి సన్మానించి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

**నక్క రాములుగౌడ్‌ను అభినందించిన నర్సారెడ్డి**

కాంగ్రెస్ పార్టీలో పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ తనదైన శైలిలో వివిధ సామాజిక కార్యక్రమాలతో పాటు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నట్లు తూంకుంట నర్సారెడ్డి తెలిపారు. 6, 7 వార్డుల్లో ఉన్న పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి సన్మానం చేయించిన నక్క రాములుగౌడ్‌ను అభినందించారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మతీన్, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలి విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు : గజ్వేల్ ఏసిపి

**కొండపాక, జూన్ 2, ప్రభాతవార్త :**

నకిలి వత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని గజ్వేల్ ఏసిపి నర్సింలు అన్నారు. సోమవారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాస్‌తో కలిసి కుకునూరుపల్లి మండల పరిధిలోని పర్టిలైజర్ దుకాణాల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎవరైన నకిలి విత్తనాలు అమ్మిన, లూజు విత్తనాలు అమ్మిన చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్మిషన్ ఉన్న విత్తనాలను ఎక్కువ ధరలకు అమ్మిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

## త్వరలో సిద్దిపేటలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

**మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్**

**సిద్దిపేట రూరల్, జూన్ 2, ప్రభాతవార్త :** కష్టపడ్డ ప్రతి నాయకున్ని, కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. త్వరలోనే సిద్దిపేటలో ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు ఆధైర్యపడొద్దని అండగా నేను ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు), మద్దుల సోమేశ్వర్‌రెడ్డి, పూజల గోపికృష్ణ, గయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

**గజ్వేల్ టౌన్, జూన్ 2 (ప్రభాతవార్త):** ముదిరాజ్‌ల కుల దైవం శ్రీ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి గజ్వేల్ పట్టణంలోని ఎర్రకుంట సమీపంలో సోమవారం భూమిపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బందారు శ్రీకాంత్‌రావులు కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, వివిధ పార్టీల నాయకులు నాయిని యాదగిరి, గాడిపల్లి భాస్కర్, సుఖేందర్‌రెడ్డి, మొనగారి రాజు, గుంటుకు శ్రీనివాస్, గుంటుకు రాజు, పిట్ల ఆంజనేయులు, చింత కుమార్, గుంటుకు మల్లేశం, కాశమైన బిక్షపతి, మామిండ్ల నాగు, గుంటుకు బిక్షపతి, రవి, మహేష్, యాదగిరి, తలారి వెంకట్, చిక్కుడు ప్రసాద్, గుంటుకు రామస్వామి, కాళ్ల సాయి, పిట్ల నరేష్, శ్రీనివాస్, రాజు, సుధాకర్, యాదగిరి, రాములు, సాయి, నాగరాజు, స్వామి, బిక్షపతి, వెంకటేష్, సంజయ్, మల్లేశం, ఈశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి శాపంగా మారిన కాంగ్రెస్ పాలన : ఎమ్మెల్యే

**హుస్నాబాద్ రూరల్ , జూన్ 2 ,ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని రైతులకు కాంగ్రెస్ పాలన శాపంగా మారిందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జండాను పార్టీ శ్రేణులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాల గమ్యాన్ని చేర్చిన అస్థిత్వం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ నాయకులకు పనిపాలన చేతకాదు అన్న వారితోనే మీలాంటి నాయకులు మా పార్టీలో కూడా ఉంటే బాగుండు అనే విధంగా రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తయారు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రైతుల ధాన్యం కొనుగోలు చేసే నాధుడే కరువయ్యారని అసలు ధాన్యం కొనుగోల్లు ఎందుకు ఆగిపోయాయని రైతులను అడిగే సమయం నాయకులకు లేకుండా పోయిందన్నారు . కాంగ్రెస్ అసమర్థ పాలన, అడ్డగోలు అవినీతితో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, యువ వికాసం పేరుతో ప్రారంభించిన సంక్షేమ పథకంలో కాంగ్రెస్ నాయకులు, వారు సిఫారసు చేసిన వారి పేర్లను అర్హులుగా ప్రకటించుకుని వారి జేబులు నింపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ పారదర్శకంగా జరగలేదని అందులో ఎన్నో లోటుపాట్లు ఉన్నాయన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు కాకుండా కేవలం కాంగ్రెస్ నాయకులకే వస్తున్నాయని, దానికి సంబందించిన చిట్టాను త్వరలోనే భయటపెడతామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాని కాంగ్రెస్ నాయకులు దివాలా తీస్తున్నారని విమర్శించారు. స్వరాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన పోరాటాలు దీక్షలు రాష్ట్ర ప్రజలు ఎప్పటికి మరిచిపోరన్నారు. ప్రభుత్వం మీద వస్తున్న వ్యతిరేకతను జీర్ణించుకోలేని నాయకులు బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ పై అనవసరపు, అసత్యపు ఆరోపనలు చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి ముందు ఎన్నో పార్టీలు వచ్చి కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేశారు.పోరాడి సాధించుకున్న తెలంగాణను కెసిఆర్ దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిపిన విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్, మండల అధ్యక్షులు గంగం మదన్ మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిపి లకావత్ మానస సుభాష్ , మాజీ జడ్పిటిసి భూక్య మంగ శ్రీనివాస్, మాలోతు లక్ష్మీభీల్‌నాయక్ , సీనియర్ నాయకులు సుద్దాల చంద్రయ్య, చందా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలతో పాటు పార్టీ శ్రేణులు ఉన్నారు .



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

## కొత్తపల్లిలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

**రాయపోల్ జూన్ 2 ప్రభాతవార్త :** అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని దుండగులు గ్రామంలోకి చొరబడి బీభత్సం సృష్టించారు.తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని లూటీ చేశారు.రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో అర్ధరాత్రి రెండు ఇళ్లల్లోకి చొరబడి బంగారం, వెండితో పాటు నగదును దోచుకెళ్లారు. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా రాయపోల్ ఎస్ఐ రఘుపతి ఘటన స్థలానికి చేరుకొని క్లూస్ టీంను రప్పించి ఆధారాలను సేకరించారు.పోలీసులు,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం...కొత్తపల్లి గ్రామానికి చెందిన చాకలి బిక్షపతి ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో దాచుకున్న నాలుగున్నర తులాల వెండి,రెండు చేతి ఉంగరాలతో పాటు 17500 రూపాయల నగదును దోచుకెళ్లారు.అలాగే అదే గ్రామానికి చెందిన ఎర్రోళ్ల మల్లేశం ఇంటి తాళాలు పగలకొట్టి బీరువాలో ఉన్న 18 తులాల వెండితో పాటు 56వేల రూపాయల నగదును దోచుకెళ్లారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ రఘుపతి తెలిపారు



పగలగొట్టిన బీరువాను పరిశీలిస్తున్న ఎస్ఐ రఘుపతి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దుర్గారెడ్డి

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

**పుల్‌కల్, జూన్ 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లన్నగారి దుర్గారెడ్డి భూమి పూజ నిర్వహించి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దార్ అనుదీప్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నత్తి దశరథ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, మండల ప్రత్యేక అధికారి బాల్‌రాజ్, పంచాయితీ రాజ్ ఏఈఈ శశికుమార్, పిఆర్‌టియు మండల అధ్యక్షులు సీ మోహన్‌రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది ప్రీతం నాయక్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు : ఎమ్మెల్యే



ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రాలను అందచేస్తున్న సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, జూన్ 2, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నాగల్‌గిద్దతోపాటు కిషన్‌నాయక్ తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఇండ్ల పట్టాలను అందచేసి ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం గురించి పట్టించుకున్న పాపానపోలేదని విచారం వ్యక్తం చేశారు. పేదల గురించి నాడు నేడు, రేపు పట్టించుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివకృష్ణ, ఎంపిడిఓ మహేశ్వరరావు, నాయకులు పండరినాథ్‌రావు, ఇర్ఫాన్, సంజీవ్ పాటిల్, విఠల్‌నాయ్, సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోండి : ఏవో

**సిర్గాపూర్, జూన్ 2, ప్రభాతవార్త:** వ్యవసాయ భూమి ఉన్న రైతులు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి హరి కృష్ణ సూచించారు. సోమవారం మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని రైతు వేదికలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించారు. రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టాపాసుపుస్తకం, ఆధార్‌కార్డుకు లింకు ఉన్న సెల్‌ఫోన్ నంబరుతో సంబంధిత ఏఈఓను సంప్రదిస్తే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తారని, రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గంగ్వార గ్రామ పంచాయతి ఇన్‌చార్జి కార్యదర్శిగా అశోక్‌కుమార్

**న్యాల్‌కల్, జూన్ 2, ప్రభాతవార్త:** మండలంలోని గంగ్వార్ గ్రామ పంచాయతీ ఇంచార్జి సెక్రటరీగా అశోక్‌కుమార్ సోమవారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్‌కుమార్‌ను మండల బిజెపి అధ్యక్షులు మల్లేశం శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, అందుకు సహకారం అందిస్తామని మల్లేశం కార్యదర్శి అశోక్‌కుమార్‌కు సూచించారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**గుమ్మడిదల జూన్ 2 (ప్రభాతవార్త) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లిలో ఎల్లమ్మ, పోచమ్మ, చిత్తారమ్మ, నాగదేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ దేవతల ఆరాధన ద్వారా గ్రామానికి శాంతి, సమృద్ధి కలుగుతుందని, ఇలాంటి మహోత్సవాలు గ్రామీణ ప్రజల భక్తి, భౌతిక అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. విగ్రహాల ప్రతిష్టాపనతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి లు సురభి నాగేందర్ గౌడ్, గోవర్దన్ గౌడ్, మద్ది వీరారెడ్డి, సోలకపల్లి శ్రీకాంత్ రెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సద్ది ప్రతాప్ రెడ్డి, నారాయణ, బాలు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ భూ బాధితుడికి ఎల్లకేలకు పరిహారం అందజేత



భూ బాధితుడికి పరిహారం అందచేస్తున్న ఆర్‌డిఓ పాండు దృశ్యం

**చౌటకూరు, జూన్ 2, ప్రభాతవార్త:** 12 ఏండ్లకు పెంటకు బలం వచ్చిన చందంగా కళాశాలనిర్మాణానికి 2012లో వ్యవసాయ భూమిని కోల్పోయిన రైతు 2025 జూన్ 2న పరిహారం అందుకున్నాడు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణంలో భూమిని గ్రామానికి చెందిన రైతు గొల్ల మల్లేశంకు వ్యవసాయ భూమికి కోల్పోయాడు. సదరు భూమికి అప్పట్లో 8లక్షల 7వేల 438 రూపాయలు పరిహారంగా మంజూరు కాగా పిరహారం సరిపోదని నాడు పరిహారం అందుకోకుండా తిరస్కరించాడు. మే 30న జేఎన్టీయూ అధికారులు కళాశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను ప్రారంభించే సమయంతో రైతు మల్లేశంతో పాటు కుటుంబ సభ్యులు పనులను అడ్డుకున్న విషయం పాఠకులకు విధితమే. పరిహారం అందేలా చేస్తామని రైతు కుటుంబ సభ్యులకు సిఐ అనిల్‌కుమార్, చౌటకూరు డిప్యూటీ తహసీల్దార్ అనుదీప్‌లు హామి చేయడంతో రైతులు అందోళనను విరమించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బాధిత రైతు గొల్ల మల్లేశంకు 8,70,438 రూపాయల చెక్కును ఆర్‌డిఓ పాండు అందచేశారు.

## నేడు గ్రామాలకు నాణ్యమైన విత్తనాల పంపిణీ

**న్యాల్‌కల్, జూన్ 2, ప్రభాతవార్త:** ఈ నెల 3వ తేదీన ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు అందచేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన ముగ్గురు రైతులకు ఎంపిక చేసుకుని సదరు రైతులకు కందులు, పెసర విత్తనాలు అందచేస్తామన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ వారు తయారు చేసిన విత్తనాలను ఎంపిక చేసిన ప్రతి రైతులకు 3 కిలోల చొప్పున అందచేస్తామన్నారు. మండలానికి 100 ప్యాకెట్ల పెసర (ఎంజిజి 295 రకం), కందులు (డబ్లుఆర్‌జిఈ 93 రకం) 78 ప్యాకెట్లు సరఫరా అయ్యాయన్నారు.

**మద్దికుంట గ్రామ రైతువేదికలో...**

**సదాశివపేట, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమాన్ని పురష్కరించుకుని ఈ నెల 3వ తేదీన మద్దికుంట గ్రామంలోని రైతు వేదికలో ఆయా గ్రామాల్లో ఎంపిక చేసిన ముగ్గురు రైతులకు నాణ్యమైన విత్తనాలను (సన్నగింజ రకం వరి, కంది లేదా పెసర పంట రకాల విత్తనాలు) అందచేయనున్నట్లు మండల అధికారి జి రమేష్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్‌లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. విత్తనాలు అందుకున్న రైతులు పంటలను సాగు చేసే క్రమంలో వ్యవసాయ, శాస్త్రవేత్తలు సందర్శించి తగు సూచనలు చేస్తారన్నారు.



జాతీయజండాను ఆవిష్కరిస్తున్న మాజీమంత్రి చంద్రశేఖర్



క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు..



మున్సిపల్ కార్యాలయంలో ఆర్‌డిఓ రామిరెడ్డి...



న్యాల్‌కల్‌లో తహసీల్దార్ కార్యాలయంలో



కంగ్టి జడ్పీహెచ్ఎస్‌లో...



మనూర్ ఎంపిపి కార్యాలయం వద్ద...



చౌటకూరులో తహసీల్దార్...



సిర్గాపూర్‌లో ఎంపిడిఓ మల్సూర్‌నాయక్...



ఝరాసంగం మండల పరిషత్ కార్యాలయంలో...



ప్రతిజ్ఞ చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్, కమిషనర్..



బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తున్న దృశ్యం..



ఎల్‌ఐజికాలనీ వార్డ్ కార్యాలయంలో సింధూఆదర్శ్‌రెడ్డి...



తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, ఆదర్శ్‌రెడ్డి..



అల్లాదుర్గం కోర్టు ఆవరణలో..



నాగల్‌గిద్ద తహసీల్దార్ కార్యాలయంలో...



హత్నూర్‌లో...

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**జహీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పట్టణంలోని సుభాష్ గంజ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంవద్ద మాజీ మంత్రి, నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్ జాతీయ జండాను ఆవిష్కరించి అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, ఏఎంసి డైరెక్టర్ సుజాత, పార్టీ నియోజకవర్గ అధ్యక్షురాలు అస్మాతబస్సుం, నాయకులు హుగ్గెల్లి రాములు, మంకాల్ సుభాష్, శుక్లవర్ధన్ రెడ్డి, నాయిమ్, మురళీక్రిష్ణగౌడ్, లుక్మాన్, భూమయ్య, ఖాజా, మోయిజ్, జాఫ్ఫార్, ఇనాయిత్, ఐఎన్‌టియుసి (ఎఫ్) రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో...**

**జహీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జాతీయ జండాను ఆవిష్కరించి అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో...**

**జహీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భాభదినోత్సవాన్ని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆర్‌డిఓ రామ్‌రెడ్డి జాతీయ జండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో బాధ్యులు జాతీయజండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంవద్ద తహసీల్దార్ దశరథ్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ ఆగమ సాయిచరణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, ఆర్‌డబ్లుఎస్ కార్యాలయంలో ఈఈ జి సృజన్ చక్రవర్తిలు జాతీయ జండాలను ఆవిష్కరించారు.

**న్యాల్‌కల్ మండలంలో...**

**న్యాల్‌కల్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, రైతు వేదికల్లో జాతీయ జండాలను ఆవిష్కరించి అవతరణ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

**కంగ్టి మండలంలో...**

**కంగ్టి, జూన్ 2, ప్రభాతవార్త:** మండలంలోని సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన కంగ్టిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యశ్వంత్, చైర్మన్ భారత్‌బాయి జాతీయ జండాను ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో జాతీయ జండాలను ఆవిష్కరించి అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

**మనూర్ మండలంలో...**

**మనూర్, జూన్ 2, ప్రభాతవార్త:** మండలంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జండాలను ఆవిష్కరించి అవతరణ దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇంచార్జి తహసీల్దార్ అనిత, మండల పరిషత్‌లో మండల ప్రత్యేక అధికారి రఘుబాబు, పోలీసుఠాణాలో ఎస్ఐ శంకరయ్య, జూనియర్‌కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ సాయిబాబా, ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు రాజు, సిసిఎస్ పాఠశాల వద్ద హెచ్ఎం సుజాత, వసతి గృహం వద్ద వార్డెన్ రాజిరెడ్డి, ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఎంఈఓ రాజశేఖర్ శెట్కార్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ మహేష్ చౌవాన్, రైతు వేదిక వద్ద ఏఈఓ సంగమేశ్వర్, పిహెచ్‌సి వద్ద డాక్టర్ నర్సింగ్ చౌహాన్, ఇందిరా చౌక్ వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి జోషి, పులకుర్తి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వద్ద ప్రిన్సిపాల్ రాజేశ్వరిలు జాతీయ జండాలను ఆవిష్కరించి అవతరణ దినోత్సవాలను జరుపుకున్నారు.

**ఉమ్మడి పుల్‌కల్ మండలంలో...**

**పుల్‌కల్, జూన్ 2, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్న ఘనంగా జరుపుకున్నారు. పుల్‌కల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణ, మండల పరిషత్ వద్ద ఇంచార్జి ఎంపిడిఓ శ్రీకాంత్, పోలీసు ఠాణా వద్ద ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్, చౌటకూరు తహసీల్దార్ కార్యాలయంవద్ద తహసీల్దార్ సంధ్యారాణి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ శంకర్, ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయాపంచాయతీ కార్యాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు, రైతువేదికల వద్ద ఏఈఓలు, సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ నరసింహాలు జాతీయ జండాలను ఆవిష్కరించారు.

**సిర్గాపూర్ మండలంలో...**

**సిర్గాపూర్, జూన్ 2, ప్రభాతవార్త:** మండంలో సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాల, పంచాయతీ కార్యాలయాలు, రైతు వేదికలవద్ద బాధ్యులు జాతీయ జండాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ మల్సూర్‌నాయక్ జాతీయ జండాను ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అమరవీరుల జ్ఞాపకాలను స్మరిస్తూ వారి త్యాగాన్ని స్మరణ చేసుకున్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**ఝరాసంగం మండలంలో...**

**ఝరాసంగం, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఝరాసంగంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో జాతీయ జండాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జండాను ఎంపిడిఓ సుధాకర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, నయాబ్ తహసీల్దార్ కరుణాకర్, ఏపిఎం టిక్యానాయక్, ఏపిఓ రాజ్ కుమార్, ఎస్ఐ-2 మల్లేశ్వర్, మల్లయ్యస్వామి, రాజేందర్ సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

**అమీన్‌పూర్‌లో...**

**అమీన్‌పూర్, జూన్ 2 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పురపాలక సంఘం, అమీన్‌పూర్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిల్ సభ్యులు, మాజీ కోఆప్షన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్, మున్సిపాలిటీ మేనేజర్, డిఈఈ, ఏఈ తదితర అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రాష్ట్రం 100 రోజుల ప్రోగ్రాం'లో భాగంగా, ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు.

**గుమ్మడిదలలో...**

**గుమ్మడిదల జూన్ 2(ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులుయాదవ్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి, బాలకృష్ణారెడ్డి, వెంకటేష్‌గౌడ్, దేవేందర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, సదానందరెడ్డి, రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, చంద్రారెడ్డి, అయూబ్, కుంటి మల్లేష్, స్థానిక ప్రజలు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భారతీనగర్ డివిజన్‌లో...**

**రామచంద్రాపురం, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలోని వార్డ్ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకుని కారొరేటర్ సిందూ ఆదర్శ్‌రెడ్డి జాతీయ జండాను ఆవిష్కరించి వేడుకలకు శ్రీకారం చుట్టారు. అంతకు ముందు రామచంద్రాపురం జీహెచ్ఎంసి కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి సింధూ జండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.

**అల్లాదుర్గం మండలంలో...**

**అల్లాదుర్గం, జూన్ 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, రెడ్డిపల్లి, చేవెళ్ల, అప్పాజీపల్లి, రాంపూర్ తదితర గ్రామాల్లో సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అల్లాదుర్గంలోని కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి సిరి సైజన్య, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మల్లయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ చంద్రశేఖర్ పోలీసుఠాణాలో ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ధనుంజయ్‌గౌడ్, కేజీబీవి వద్ద ఎస్ఓ స్రవంతి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాల, కళాశాలు, రైతువేదికల జాతీయ జండాలను ఆవిష్కరించారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**

**నాగల్‌గిద్ద, జూన్ 2, ప్రభాతవార్త:** మండలంలో సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, కళాశాలలు, పంచాయతీ కార్యాలయాలు, రైతువేదికలవద్ద జాతీయ జండాలను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శివకృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మహేశ్వరరావు, పోలీసు ఠాణాలో ఎస్ఐ సాయిలులు జాతీయ జండాలను ఆవిష్కరించారు.

**హత్నూర మండలంలో...**

**హత్నూర జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని సోమవారం హత్నూర మండలంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పరుభిషేక మండల పరిషత్తులో ఎంపీడీవో శంకర్, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ నర్సింలు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో బి.శ్రీనివాస్, గ్రామ పంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి, గురుకుల పాఠశాలలో శంకర్, గురుకుల కళాశాలలో డాక్టర్ మధుసూదన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. హత్నూర మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో దౌల్తాబాద్‌లోని చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బిట్ల మహేష్ నర్సాపూర్ అసెంబ్లీ కో కన్వీనర్ ఎర్ర సతీష్ వరుణ్ కమలాకర్ తోట రాజు మల్లేష్ బీజేవైయం మండల అధ్యక్షుడు కుమ్మరి గణేష్ గోవు మల్లేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో...**

**రామచంద్రాపురం, జూన్ 2, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం(తెలంగాణభవన్)లో నిర్వహించిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో మాజీమంత్రి హరీష్‌రావుతో కలిసి బిఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పాల్గొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటిసి సభ్యులు కొలను బాల్‌రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ బిఆర్ఎస్ నాయకుఉ జిన్నారం వెంకటేశం గౌడ్, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధివినాయకుడిని దర్శించుకున్న గీతామూర్తి

**న్యాల్‌కల్, జూన్ 2, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ సిద్ధివినాయకుడిని సోమవారం భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంస్థాగత ఎన్నికల కో-రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి ఆలయానికి పాదయాత్రగా చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్‌లో భారత సైన్యం, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన ధైర్య సాహసాలకు ఒనగూరిన విజయంను పురష్కరించుకుని ఆలయానికి పాదయాత్రగా చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి దైవానికి కృతజ్ఞతలు తెలుపుకున్నట్లు గీతామూర్తి, నాయకులు అమర్‌నాథ్, మండల బిజెపి అధ్యక్షులు మల్లేశంలు పేర్కొన్నారు.

## స్వామిదాస్‌ను పరామర్శించిన నరోత్తం

**న్యాల్‌కల్, జూన్ 2, ప్రభాతవార్త:**

అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మండల పరిధిలోని హద్నూర్ గ్రామానికి చెందిన స్వామిదాస్‌ను మాజీ ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం పరామర్శించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని నరోత్తం స్వామిదాస్‌కు సూచించారు. కార్యక్రమంలో నాయకులు శికారి గోపాల్, యం జైపాల్, నర్సింలు, రమేష్, సురేందర్, కిష్టన్న, ప్రణీత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగ పర్చుకోండి

### తహసీల్దార్ తులసీరాం

**టేక్మాల్, జూన్ 2, ప్రభాతవార్త:**

ఈ జూన్ 3వ తేదీ నుండి 20 వ వరకు రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిందని ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగ పర్చుకోవాలని తహసీల్దార్ తులసిరాం అన్నారు. 3వ తేదినుండి మండల పరిధిలో అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భూభారతి సదస్సు కోసం వేల్పుగొండ బోడగట్టు గ్రామాలతో పాటు పలు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ యజమానులు రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి గ్రామ రెవెన్యూ పరిధిలోని రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా మరే ఇతర భూసమస్యలు ఉన్నా ఇప్పుడు నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సదస్సులో రైతులు పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు.

ఈ అవకాశాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, సర్వేయర్ మహేష్, గ్రామ పంచాయతీ కార్య దర్శి రాఘవేందర్ గ్రామస్తులు అబ్రహం ఆనందం నర్సింలు పాల్గొన్నారు.



జిహెచ్ఎంసి కార్యాలయంలో అవతరణ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే

## జండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జండాను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి, బూరుగడ్డ పుష్పనగేష్, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషన్ సురేష్, పరమేష్‌యాదవ్, ఇలేష్‌యాదవ్ పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

# 29వ వార్షికోత్సవ



ప్రత్యేక అనుబంధం

మెదక్ | సంగారెడ్డి

2025

పేజీలు 24




# వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు







ప్రతి అక్షరాన్ని ప్రజల పక్షాన నిలిపి...ప్రతి పదాన్ని ప్రగత పథం వైపు నడిపిస్తూ...ప్రతి కథనంతో కనువిప్పు కలిగిస్తూ...జనం గుండెల్లో నిలిచిన పాతికేళ్ల శిఖరం...వార్త మూలకున్న సమస్యలను మాలగామార్చి...అవినీతి అంతానికి అలుపెరుగక శ్రమిస్తూ...కాలమనే కాగితంపై ఆశయాలనే అక్షరాలుగా మలిచి...సమస్య ఏదైనా గుండె ధైర్యాన్ని ప్రదర్శిస్తూ నవ సమాజ నిర్మాణానికి దిక్సూచిగా...విభిన్న కోణాల్లో సమగ్ర సంచికలను అందించే సవ్యసాచిగా ..ఎంతో మంది జీతితాలకు వెలుగు బాటలు చూపిన సంబ్బండ వర్గాల నేస్తాం...

29 సంవత్సరాలుగా సహకరిస్తున్న పాఠకులకు , ప్రకటన కర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు...

-మీ

జి.వెంకటేష్ గౌడ్. బ్యూరో ఇంచార్జీ,
మెదక్,సంగారెడ్డి జిల్లా






















## కొరిన వారింట కొంగు బంగారమౌతున్న బొడ్మట్‌పల్లి వీరభద్రుడు

**(ఉప్పు ఆనంద్ కుమార్)**

**టేక్మాల్, ప్రభాతవార్త:** గత కొనేళ్లుగా పురాతన ఆలయం అభివృద్ధికి నోచుకొక వెల వెల బొయింది. ఈ ఆలయం మారు మూల ప్రాంతంలో కాదు..జాతీయ రహదారిని అనుకోని ఓ గుట్ట.. ఆగుట్టపై పక్షుల కిల కిల రావాలతో కూసే అహ్లాద వాతవారణంలో శ్రీ వీరభద్రుని దేవాలయం ఉంది. అందులో శ్రీ వీరభద్రుడు భద్రకాళీ అమ్మవారితో కొలువుదీరారు. ఈ ఆలయం నేడు నిత్య పూజ కార్యక్రమాలతో కళ కళలాడుతొంది. కొరిన వారి ఇంట బంగారమౌతున్న బొడ్మట్‌పల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రాలయం 161వ జాతీయ రహదారిని అనుకొని ఉన్న మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి శ్రీభద్రకాళీ సమేత వీరభద్రల దేవాలయం గుట్టపై కొలువుదీరారు. గత 15సంవత్సరాల నుండి భక్తుల సహకారంతో నిత్యాభివృద్ధి జరుగుతొంది. అప్పట్లోన గ్రామ యువజన సంఘాల ఆధ్వర్యంలో వెనక భాగం నుంచి మట్టీ రోడ్డు నిర్మాణం చేపటారు. వీరశైవలింగాయత్ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల, దాతల సహయ సహాకరాలతో ఆలయ ఆభివృద్ధికి శ్రీకారం చూట్టారు. 2012లో ఆలయాన్ని సందర్శించి భక్తుల సౌకర్యర్థం కోసం అప్పటి ఉమ్మడి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజ నర్సింహ 12. లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి ఆలయానికి సీసీ రోడ్డు నిర్మింపజేశారు. పదేళ్లు గడిచిన పాలకులు మారారు కాని దేవాలయ అభివృద్ధికి కృషి చేయలేదు. ఇటివల జరిగిన ఎన్నికల్లోనభారీ మేజార్టీతో గెలుపొందిన తెలంగాణ రాష్ట్ర వైధ్య ఆరోగ్య, అండ్‌సైన్స్ టెక్నాలజి శాఖ మత్యులుగా పదవీ భాద్యతలు చేపట్టిన దామోదర్ రాజనర్సింహ ఆలయానికి వెళ్లే సీసీ రోడ్డు వెడల్పుకు 5 లక్షల రూపాలయను మంజురు చేసి నిర్మాణం పూర్తి చేయించారు. దీంతో కొరిన కొర్కెలు తీర్చే వీరభద్రాలయ అభివృద్ధికి మంత్రి దామోదర్ నిధుల మంజూరి చేసి ఆ పనులు పూర్తి చేయించడం పట్ల భక్తులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల, దాతల వివరాలతో ఆలయ అవరణంలో ప్రహరి గొడ నిర్మాణం, షేడ్ల నిర్మాణం, సత్రాల నిర్మాణం, 12 లక్షల రూపాయలతో రథం లాంటి కార్యక్రమాలతో ప్రతి ఏటా దాతల సహయ సహకారాలతో ఆలయం ప్రగతి పథంలో ముందుకు సాగుతొంది. దీంతో ఆలయ ప్రాంగణంలో పెళ్లిళ్లు, పెరంటాలలతో ప్రతి నిత్యం దూప దీపనైవేద్యాతలో పూజ కార్యక్రమాలతో దేవాలయం ఓం నమోశివాయ అంటూ శివనామ స్మరణతో మారుమ్రోగుతుంది. కొరిన వారింట కొంగు బంగరమౌతున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రులను భక్తులు దర్శించుకొని వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటి కొరుతొంది.


తెలంగాణ ప్రభుత్వం
దేవాదాయ - ధర్మాదాయ శాఖ
శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని దేవస్థానము
వార్తకు 29వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
మైనంపల్లి హనుమంతరావు గారు
మాజీ శాసన సభ్యులు.
డా॥ మైనంపల్లి రోహిత్ గారు
శాసన సభ్యులు, మెదక్ గారు
శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి
శాసన సభ్యురాలు, నర్సాపూర్‌గారు
ఏ. చంద్రశేఖర్, ఈవో
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఆలయ సిబ్బంది :
1. ఎస్. ప్రతాప్ రెడ్డి (సీనియర్ అసిస్టెంట్)
2. ఎస్. శ్రీనివాస్ (సీనియర్ అసిస్టెంట్)
3. ఎస్ శ్రీనివాస్ శర్మ (సీనియర్ అసిస్టెంట్)
4. కే. బ్రహ్మయ్య (రికార్డ్ అసిస్టెంట్)
5. ఎస్. రవికుమార్ (రికార్డ్ అసిస్టెంట్)
ఆలయ అర్చకులు :
1. ఆర్. శంకర్ శర్మ (ముఖ్య అర్చకులు)
2. ఆర్. పార్థివ శర్మ (ముఖ్య అర్చకులు)
3. ఎస్. మురళి మోహనాచార్యులు (అర్చకులు)
4. ఎస్. రాజశేఖర్ శర్మ (పరిచారిక)
5. ఎస్. నాగరాజు శర్మ (పరిచారిక)
6. ఎస్. రాజేశ్ శర్మ (ఛండీ పారాయణదారు)



వార్తకు 29వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారు
పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్
భైసా సుధాకర్ యాదవ్ (కురుమ)
చైర్మెన్
ANNIVERSARY
29


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ANNIVERSARY CELEBRATIONS
వార్త
29
Years
ANNIVERSARY
1996 - 2025
వార్త 29వ
వార్షికోత్సవం
జరుపుకుంటున్న
శుభ సందర్భంగా
పత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
శుభాకాంక్షలతో....
మండల రెవెన్యూ కార్యాలయం (తహశీల్దార్)
అమీన్‌పూర్ మండలం,సంగారెడ్డి జిల్లా


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శ్రీ గౌ. దామోదర రాజనర్సింహ
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖమంత్రి
కురుమ నాగయ్య
మెదక్ జిల్లా కురుమ
సంఘం ట్రస్ట్ ఉపాధ్యక్షులు
ఎన్.శ్రీనివాస్
అప్పాజిపల్లి మాజీ సర్పంచ్,
అల్లాదుర్గం మండలం
హతినారం చెన్నప్ప
బహిరన్ దిబ్బ మాజీ సర్పంచ్,
అల్లాదుర్గం మండలం
తలారి కృష్ణ
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,
అప్పాజిపల్లి, మండలం అల్లాదుర్గం


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ANNIVERSARY
29
వార్త 29వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
ఆదర్శ్‌రెడ్డి
బిఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు
నియోజకవర్గ కో-ఆర్డినేటర్
సింగారం ఓంప్రకాష్
తెలంగాణ ఉద్యమనాయకులు,
బిఆర్ఎస్ సీనియర్ నేత


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ANNIVERSARY CELEBRATIONS
వార్త
29
ANNIVERSARY
1996 - 2025
ఎస్.ఉజ్వల్ రెడ్డి
సీనియర్ నాయకులు, జహీరాబాద్
ఎ.సాయి చరణ్
మార్కెట్ కమిటీ చైర్మన్, జహీరాబాద్
కండెం నర్సింహులు
కాంగ్రెస్ పట్టన పార్టీ అధ్యక్షులు
పి.నర్సింహా రెడ్డి
మండల కాంగ్రెస్ అధ్యక్షులు, జహీరాబాద్
పి.హన్మంత్ పాటిల్
ఘరాసంఘం మండల కాంగ్రెస్ అధ్యక్షులు
బి.శ్రీనివాస్ రెడ్డి
న్యాల్‌కల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు
పి.రాంలింగారెడ్డి
కోహిర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు
మక్సూద్
మగుడంపల్లి మం.కాంగ్రెస్ అధ్యక్షులు
నాగిశెట్టి రాథోడ్
మాజీ జెడ్‌పిటిసి, జహీరాబాద్
జి.రాందాస్
మజీ జెడ్‌పిటిసి, కోహిర్
వినిల నరేశ
మాజీ జెడ్‌పిటిసి, ఘరాసంఘం
ఎం.జి.రాములు యాదవ్
కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హుగ్గెల్లి
కె.భాస్కర్ రెడ్డి
మాజీ జెడ్‌పిటిసి, న్యాల్‌కల్
జి.తిరుపతి రెడ్డి
మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, జహీరాబాద్
జి.అశోక్ అప్పారావు
కాంగ్రెస్ నాయకులు, జహీరాబాద్
శుక్లవర్ధన్ రెడ్డి
కాంగ్రెస్ నాయకులు, జహీరాబాద్
నరేష్ గౌడ్
యూత్ కాంగ్రెస్ ని॥ కన్వీనర్
మల్లికార్జున్ రెడ్డి
డిసిసి ప్రధాన కార్యదర్శి, గ్రా.ధనాసిరి
మీర్ జావేద్ అలీ
జెజె కన్‌స్ట్రక్షన్, జహీరాబాద్
శ్రీకాంత్ రెడ్డి
కాంగ్రెస్ నాయకులు, జహీరాబాద్
ఆర్.అరుణ్ కుమార్
కాంగ్రెస్ నాయకులు, జహీరాబాద్
కె.భీమయ్య
మాజీ ఎంపిటిసి, ఆనెగుంట
కండెం సుజాత
మార్కెట్ కమిటీ డైరెక్టర్, జహీరాబాద్
కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు - జహీరాబాద్ నియోజవర్గం


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
29 YEARS CELEBRATIONS
29
వార్త
1996 - 2025
వార్త 29వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పత్రిక
యాజమాన్యానికి,
సిబ్బందికి మా
హృదయపూర్వక
శుభాకాంక్షలు
శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి
ఎమ్మెల్యే, పటాన్‌చెరు
నందారం నరసింహ గౌడ్ అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్

## వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# శిల్పకళ సంపదకు నిలయం తుంబురీశ్వరుని దేవాలయం

**- వేయేళ్ల చరిత్రకు తార్కాణం..**
**- ప్రాచిన కళలకు నిలయమైన వెల్పుగొండ ఆలయం..**

**( ఉప్పు ఆనంద్‌కుమార్)**
**టేక్మాల్, ప్రభాతవార్త:**

మెదక్ జిల్లాలోని టేక్మాల్ మండల పరిధిలోని వెల్పుగొండ గ్రామంలో అద్బుత శిల్పకళ సంపదకు.. శ్రీ తుంబురీశ్వరుని ఆలయ ఆవరణంలో ప్రతి శిల ఓంకారమే.. ప్రతి రాయి ఓ విగ్రహా ఆకారం సంతరించుకోవడం ఇక్కడి ప్రత్యేకత. మారుమూల ప్రాంతంలో ఉన్న పల్లెసీమ ఇది.. వింత గణేడు, బద్దుడు, నాగబంధాలు, గ్రామ దేవతల విగ్రహాలు గ్రామశివారులో గల కొండపై రామాలయం.. ఇలా ఎన్నో దేవత విగ్రహాలు కొలువు దీరాయి, అద్బుత శిల్పకళ సంపదకు.. ఈగ్రామం ఇక్కడి రాయి ఒవిగ్రహ అకారాన్ని సంతరించుకుంటుంది. గ్రామ ప్రవేశమార్గంలో తొలిదశలో చెక్కిన విఘ్నేశ్వరుడి విగ్రహం దర్శమి సుంది. అది ఒక పెద్దశిలపై చెక్కి ఉంది. పంచా యితీ కార్యాలయలం వద్ద నిశితంగా గమణిస్తే ఆచార్య పోక తప్పదు మరీ. ఓ విదం శబ్దం చేసే నల్లరాయి తలభాగం వరకు ఉన్న బుద్దుడిని అక్కడ చూడవచ్చు .ఉత్తరభారతదేశంలో కనిపించే ఇలాంటి విగ్రహాలు.. ఇక్కడ కనిపించడం ఆశ్చర్య మే. ఉంగరాల జుట్టు అనేది భారతీయుల విగ్రహా లపై గ్రీకువీరుల స్వభావాన్ని స్పష్టంగా చూపుతొం ది. ప్రంపంచంలో విగ్రహాలనుచ చెక్కింది గ్రీకులే. వర్ధమాన మహావీరుడిని ఇక్కడ గుట్టలపై భాగన తొలిచారు. అతనికి రక్షణగా మహిళ రక్షక భటులను కింద చెక్కారు. ఉత్తర మహాభారతదేశంలో మౌర్యుల కాలంలో చక్రవర్తులు రక్షణగా మహిళా అంగరక్షకులు ఉండేవారట. వారి చేతుల్లో ఆయుదాలు వీరత్వాలను చూపుతొంది. ఆదిమానవుడి అనవాలు మన తెలంగాణలో అనేక ప్రదేశాల్లో దొరికాయి. అప్పటి ఆదిమానవుడు వేటలో జంతువుల బొమ్మలు .. తొలి ఆయుదమైన బాణం, గుర్రాలు లాంటివి వెల్పుగొండ గుట్టలపై చెక్కబడ్డాయి. అంతేకాకుండా ఆదిమానవుడు రాసిన ఎర్రరంగులో చెక్కబడ్డాయి. బ్రహ్మదేవుడి పేర్చిన గుట్టగాత వరుసగా రాతులను పేర్చి వాటి కింద అనేక గుహాలు ఉండడం విశేశం, అప్పట్లో జరిగిన మత సంక్షోభం వల్ల గ్రామంలో అక్కడక్కడ విరిగి పోయిన శివలింగాలు కనబడుతున్నాయి. అది అప్పటి మత కల్లోలతోనే ఈ విగ్రహాలను ధ్వంసం చేశారనే చెపొచ్చు. మూడేకరాల విశాలమైన ఖాళీ స్థలం..గుట్టపై రామాలయం ఉంది అక్కడకు చేరుకోవడానికి రాతి మెట్లు ఉన్నాయి. ఈ మధ్యనే గుట్టపైకి వాహనాలు వెళ్ళేందుకుగాను రహాదారిని ఏర్పాటు చేశారు. పక్కనే ఆంజనేయుని విగ్రహం చెక్కగా దానిని రామాలయం వద్దకు తీసుకొచ్చి ప్రత్టించారు. రామాలయం నుంచి చూస్తూ మెదక్ ఖిల్లా.. చర్చ్‌శిఖరం దర్శనమిస్తుంది.

ఈరాతి గుట్టపై ఓనీటిగుండం ఉంది. ఇందులో ఎప్పటికి నీళ్ళు పుష్కలంగా ఉంటాయి. ఈనీటితో రామునికి జలభిశేకం జరుగుతున్నాయి. వెల్పుగొండ చెరువు 300 ఎకరాల్లో ఉంది దాని చుట్టు కొండలున్నా యి. చెరువు మధ్యలో పెద్దరాతి గుట్ట ఉంది.

దీని ని దేవతల గుట్టగా పిలుస్తారు. గుట్లఓపల పెద్ద గుహాలున్నాయి. అందులో శితాఫలాల చెట్లు.. పూల మొక్కలున్నాయి. గుట్టపై భాగన దిగబంర బాహుబలి విగ్రహం నిటారుగా వెల్పుగొండకు రక్షణగా నిలబడి ఉన్నడా.. అనిపిస్తుంది. స్థానికులు ఈవిగ్రమాన్ని బైరవుడు అనిపిలుస్తారు.









## భద్రకాళి సమేత వీర భద్రస్వామి స్థల మహాత్యం

### -ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి

**గుమ్మడిదల ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మహానగరానికి ఉత్తరంవైపు మెదక్, నర్సాపూర్ వెళ్ల రహదారిలో సుమారు 40 కి. మీ. దూరాన బొంతపల్లి అను గ్రామము ఉన్నది. ఈ గ్రామం అప్పటి ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రస్తుత సంగారెడ్డి జిల్లాలో గుమ్మడిదల మండలంలో ఉన్నది. ఈ గ్రామంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవాలయము ఉన్నది. ఈ ఆలయం సుమారుగా నాలుగున్నర శతాబ్దాల చరిత్ర కలిగి ఉన్నదని పూర్వీకులు, పురాణాలు చెబుతున్నాయి. సకలైశ్వైర్యుడైన శివుడిని కాదని యజ్ఞం తలపెట్టినాడు దక్షుడు. అది నిరసించి దదీచి కైలాస వాసుడైన శివుడికి ఆ వైనం గురించి వివరించాడు. దక్షుడిని శిక్షించి మనస్తాపం కలిగించమన్నాడు. అప్పుడు దక్షుని పట్ల కోపోద్రికుడైన శివుడు పీఠం నుంచి లేచి తన జడను పెరికి హూంకరిస్తూ గిరి శిఖరాన్ని కొట్టిండు. ఆ దెబ్బకు అవతరించిన వీరభద్రుడు అగ్గి పిడుగై భగభగ మండే తేజోవంతుడై అగ్రహంతో ఉగ్రరూపం దాల్చిన రుద్రుడు హరవీర భయంకరుడు వీరభద్రుడుగా అవతరించినాడు. శివుని ఆజ్ఞతో దక్ష ప్రజాపతిని శిక్షించి యజ్ఞం భంగం గావించి సురులు, మునులు యజ్ఞం గావించే వారిని భయభ్రాంతులకు గురిచేసి ఖడ్గంచే దక్షుని శిరస్సు ఖండించెను. దక్ష యజ్ఞానంతరం శ్రీ వీరభద్ర మూర్తికి అత్యంత ప్రీతికరమైన మైసాక్షి బిల్వ వృక్షములచే వీరాజితమైయున్న ఆ మంజీర ముచికుందల మధ్య దేశమున తన విహారమునకు అనుకూలమైన స్థలముగా భావించి బొంతవలె దట్టమైన మైసాక్షి, మారెడు వృక్షములు గల ఈ ప్రదేశమున స్వామి వెలిసెను. భక్తులు వీరభద్రునికి పూజలు చేయుటకు ఒక పల్లెను ఏర్పరిచినారు. తర్వాత కాలమున అదియే బొంతపల్లి అను పేర ప్రసిద్ధి గాంచినది. శివునికి శివతత్వానికి అచెంచలమైన విశ్వాస పాత్రుడైన వీరభద్ర స్వామి ఈ ప్రాంతంలో నివసించు ప్రజలకు సుఖశాంతులు, సిరిసంపదలు, అష్టైశ్వర్యాలు, భోగ భాగ్యాలు కలగజేస్తూ కోరిన భక్తుల కొంగు బంగారమై దుష్టశిక్షణ, శిష్టర క్షణ ధారుడై భక్తులను రక్షించే దేవుడు వీర భద్రుడని ప్రజల మనుస్సుల్లో ఆపారమైన నమ్మకం కలిగి ఉన్నది. పైన నమ్మకం కాకతీయులు ఆంధ్ర దేశమును పాలించు కాలాన అనేక శివాలయాలు నిర్మించబడినవి. ఆ కాలమున చాలా వరకు ఎడ్ల బండ్లమీ దనే ప్రయాణం చేస్తుండే వారు. ఒక రోజు కొందరు వ్యాపారస్తులు ఎడ్లబండ్లపై సరుకులు నింపుకుని అడవి మార్గమున హైదరాబాద్ వైపు పోతుంటే వారు బొంతపల్లి సమీపంలో వాళ్ల ఎడ్లబండ్లు హఠాత్తుగా అగిపోయినవి. ఎంత ప్రయత్నించినా ఎడ్లు ముందుకు గుంజలేక పోయినవి. అప్పుడు వాళ్లు ఇది ఏమి చిత్రమని ఈ దట్టమైన అడవిలో క్రూర మృగాలు ఉన్నాయే మోనని నలుదిక్కుల తిరిగి చూసింద్రు. ఏమి కనిపించలేదు. ఇక ఎట్లా చెద్దామని ఆరోజు రాత్రి ఎడ్లబండ్లను ఆపి ఒక చెట్టుకింద పడుకున్నారు. వాళ్లు గాఢనిద్రలో మునిగిన సమయంలో వాళ్ల కళలో శ్రీ వీరభద్ర స్వామి కనిపించి, వ్యాపారులారా కొంతదూరంలో ఉత్తరదిక్కున ఒక పుట్ట ఉన్నది. ఆ పుట్టను తవ్విన ఒక విగ్రహము కనిపించును. దానిని మీరు భక్తిశ్రద్ధలతో తీసి ప్రతిష్టించి,

9లో










వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
29 YEARS CELEBRATIONS
1996 - 2025
బాగగౌని సురేష్ గౌడ్
బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, గ్రా.మదూర్
చిన్నశంకరంపేట మండలం (ఆర్)


వార్త
29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
29 ANNIVERSARY


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
లింగయ్యగారి ప్రభాకర్ రెడ్డి
బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ చిన్నమైల్ అంజిరెడ్డి
M.L.C
కావలి ఐలేష్


శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారి దేవస్థానము
గుమ్మడిదల మున్సిపల్ (బొంతపల్లి వీరన్నగూడెం)
29 YEARS CELEBRATIONS
వార్త
1996 - 2025
వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మద్ది ప్రతాప్‌రెడ్డి
చైర్మన్
ధర్మకర్తల మండలి మరియు సిబ్బంది
యు. శశిధర్
కార్యనిర్వహణాధికారి


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
యశ్వంత్ రెడ్డి
చైర్మన్
సాయిలు
సిఇఓ
ప్రాథమిక సహకార సంఘం - టేక్మాల్


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
చిమ్ముల గోవర్ధన్ రెడ్డి
చిమ్ముల దీప నరేందర్ రెడ్డి
బిఆర్ఎస్ పార్టీ నాయకులు


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
BBL HOSPITAL AND DIAGNOSTICS
BBLS PHARMACY
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
శుభాకాంక్షలతో....
24/7 అందుబాటులో ఉంటూ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాం.
అలాగే తక్కువ ధరకే మందులు & తక్కువ ధరకు వైద్య పరీక్షలు అందిస్తారు
డాక్టర్ లక్ష్మినారాయణ
గుమ్మడిదల మున్సిపాలిటీ, అన్నారం,
ఫోన్ నెం. 9177174104, 7702463240


TELANGANA RMP, PMP WELFARE
ASSOCIATION
Regd. No: 382/2003
Gummadidala Mandal, Sangareddy Dist.
P.VENKANNA
Satate President
G.BALRAJU
Satate Gen.Secratary
R.SANTHOSH KUMAR
M.A. GAFFAR
Dist. President
వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Dr. S.ANAND
Advisor
B.BALRAJ
D.SAI BABA
VENKATESH
RAMESH
NARESH
KIRAN
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
P. SRINIVAS REDDY
Mandal President
9885811655
B.RAMAKANTH
RAMU
MAHIPAL REDDY
ALI
S.VENKATESH
P.MAHIPAL REDDY
Mandal Gen.Secratary

# వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు




పూజించమని స్వామి కలలో ఆదేశించారు. అట్లైనచో మీ బండ్లు కదులుటయే కాక విశేషమగు ధన లాభమును కలుగునని స్వామి కలలో తెలిపినాడు. ఆ వ్యాపారులు తెలతెల్లవారంగానే నిద్రలేచి కలలో స్వామి చెప్పిన మాటలు ఒకరితోనొకరు చెప్పుకుని అందరికి ఒకే తీరు కల రావడం విచిత్రంగా ఉందని భావించి చుట్టుపక్కల దేవులాడింద్రు. ఒక దగ్గర వాళ్లకు స్వామి చెప్పినట్లుగా పుట్ట కనిపించింది. వారు ధైర్యంతో ఆ పుట్టను తొవ్వి అందులోని విగ్రహాన్ని బయటకు తీసి స్వామి చెప్పిన విషయం నిజమేనని భావించారు. సమీప గ్రామమైన బొంతపల్లి ఊళ్లకు పోయి ఆ ఊరి పెద్దలను పిలిపించి జరిగిన సంగతి వాళ్లకు చెపింద్రు. గ్రామంలోని పెద్దలు, చిన్నలు అందరు మోకాళ్ళ మీద పుట్టకాడికి వచ్చి విగ్రహాన్ని చూసి ఆశ్చర్యపోయారు. మన ఊరి దేవుడని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. వ్యాపారులను అడుగగా ఆ వ్యాపారులు అక్కడే గుడికట్టి విగ్రహ ప్రతిష్ట చేసి పూజించి గ్రామస్తులతో కలిసి పూజలు చేయడం ప్రారంభింపజేసి ఆ వ్యాపారులు వెళ్లిపోయారు. అప్పటి నుంచి గ్రామస్తులు గుడి వద్ద స్వామివారి విగ్రహానికి నిత్యపూజలు జరుపుకుంటున్నారు. ఈ గ్రామంలో అందరు శివభక్తులే కావడం విశేషం. అక్కడ మఠం వారు మడపతి వారు, తమ్మలి వారు నివాసం ఏర్పాటు చేసుకున్నారు. స్వామివారిని వాళ్ల ఇలవేల్పుగా భావించి శ్రీ వీరభద్రస్వామి నిత్య పూజా కార్యక్రమాలు, అర్చనలు దూపదీప నైవేద్యాలతో పూజించడం స్వామి అనుగ్రహం పొందడం గొప్ప సంతృప్తి. ఆ స్వామి పేరున ఒక చెరువును తవ్వించి ఒక ఊరును నిర్మించారు. ఇప్పటికి వీరన్న చెరువు, వీరన్న గూడెం అనే పేరుతోటి పిలుస్తారు. స్వామి దూప దీప నైవేధ్యాలు పూజలకు కొంత స్థిరాస్తులు సంపాదించినారు భక్తులు. అట్లా కొంత కాలం గడిచింది. ఈ గుడి గంటలు చుట్టుపక్కల గ్రామాలలో సైతం మారు మ్రోగేవి. తెల్లవారకముందే సుప్రభాతములు, డమరుక వాయిద్యముల శబ్దములతో పల్లె మేల్కొంటుండే. ప్రకృతి అందాలు, పాడిపంటలతో, పక్షుల కిలకిల రాగాలతో పల్లె ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారు. చుట్టు అడవికి ఆనుకుని ఉన్న వీరన్న చెరువు కింద వేల ఎకరాల పంట పొలాల్లో కూలీనాలీ చేసే పల్లె తల్లులు పొద్దున, సాయంత్రం గుడిగంటల శబ్దాలు, పోతమామిడి చెట్ల కోకిలమ్మ రాగాలు చెరువు మత్తడి దుంకుతుంటే పక్షుల కిలకిలలు, వాగువంకలు పారుతుంటే మా పల్లె అందాలు అంతా ఇంతా అని కాదు. అదో బృందావనం.నాడు పొద్దంతా పొలం పనులు చేసి పొద్దిమీకిన యాల్ల వీరన్న గుడికాడికి పోయి మండపం మీద భక్తి శ్రద్దలతో భజన చేసేది. భాగవతులు ఆడేది.

10లో


















చిరుతలు యేసేది.అప్పుడు నా పల్లెలకు నిత్యం పండుగ వలె ఉండేది. పాత గుడి సమీపాన చెరువులో స్నానాలు చేసుకుని స్వామివారిని దర్శించుకుని కొందరు అక్కడ మాంస పదార్థాలు వండుకుని తినడంతో మూగజీవాల హింస నచ్చని స్వామి వారి నిరాకరణ ప్రస్ఫుటంగ కనిపించింది. ఉన్నటుండి ఊరి చెరువు ఎండిపోయింది. వాగువంకలు నోరుదెరిసినై. కరువు కాటకాలతో పల్లె తల్లడిల్లే పరిస్థితి నెలకొంది. ఒకనాడు శ్రీ స్వామి ఆలయ సమీపాన గొల్లవారు గొర్లను మేపుతుంటే నన్ను మోయుదువా అన్న మాటలు వినిపించినై. అటుఇటు చూసిన ఎవరు కనిపిస్తలేరు. ఈ మాటలు ఎవరివి అని బిత్తరపోయి చూస్తుంటే మల్లా మల్లా నను మోయుదువా అనే శబ్దం వినపడ్డది. అప్పుడు ఆ గుడి దగ్గరకు పోయి చూస్తే ఓ పసిపిల్ల వాని రూపంలో స్వామి కనిపించిండు. నన్ను ఎత్తుకునిపో! నీకు ఎప్పుడు బరువైతే అప్పుడు నన్ను అక్కడే దించుమని చెప్పిండు. గట్లనే అని గొల్లతడు పిల్లవాన్ని ఎత్తుకుని పోవంగ పోవంగ బాగా బరువైతే దించిండు. ఆ పిల్లవాడు గొల్లతనికి వెనకకు తిరిగి చూడకుండా వెళ్లిపోమన్నాడు. కొంత దూరం వచ్చినాక పిల్లవాడు ఇట్లెందుకు చెప్పాడని గొల్లతను వెనకకు తిరిగి చూశాడు. వెంటనే గొల్లతను శిల అయిపోయాడు. ఈ శిల నేటికి ఉన్నది.

11లో


































గొల్లతని శిలకు కొంత దూరంలో పాత గుడి దగ్గర నంది విగ్రహం గల పురాతన శిల్ప స్తంబం ఇవాళటికీ పంట పొలాలలో దర్శించుకోవచ్చు. సాయంత్రం అర్చన చేసేందుకు గుడికాడికి వచ్చిన పూజార్లకు స్వామి విగ్రహం గుడిలో కనిపించలేదు. అప్పుడు పూజారులు బాధతో విగ్రహం ఏమైందో అర్థం కాక అటుఇటు దేవులాడింద్రు. కొంత దూరం పోయినంక విగ్రహం కనిపించింది. ఆ పూజారులు విగ్రహాన్ని మోసుకొచ్చి యధాస్థానంలో పెట్టి సాయంత్రం పూజలు నేరవేర్చింద్రు. ఆ రాత్రి పూజారుల కలలకు స్వామి వచ్చి నాకు ఇప్పటి ఆలయంలో ఉండుట ఇష్టం లేదని నిన్న సాయంకాలం ఉన్న స్థలములోనే నా ఆలయమును నిర్మించుమని చెప్పిండు. స్వామి సౌమ్యుడు శాంతుడు క్షమించి కరుణించే దీన రక్షకుడు, అహింస కాముకుడు ఇట్లా కొంత కాలం భక్తుల కోర్కెలు తీరుస్తున్న స్వామికి దౌల్తాబాద్ నివాసులు సంగీతం ఇంటిపేరు గల కోమట్లు స్వామివారి కాలుకు బంగారు కడియం తొడిగించింద్రు.

14లో












వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


























వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు శుభాకాంక్షలతో....
విద్యాచరణ్ రెడ్డి
ఎస్ఐ, నారాయణఖేడ్
నారాయణఖేడ్ డివిజన్
పోలీస్ స్టేషన్ & సిబ్బంది


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు శుభాకాంక్షలతో....
ప్రొ. నారాయణసేట్
నారాయణఖేడ్
శ్రీ విజయలక్ష్మీ ఆగ్రో ఇండస్ట్రీస్ - డోవూర్
శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ - రాజీవ్ చౌక్
నారాయణఖేడ్, సెల్: 9446113828


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
అవుసలి నగేశం
సిర్గాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
బత్తిని పాండు
బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు,
మం. ర్యాకల్


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Dr.Rathod Narayana
MBBS, M.D (Nilofur)
Neonatologist & Pediatrician
Dr.Rathod Arunasri
MBBS, M.D (Osmania)
General Physician Diabetes
నారాయణ చిల్డ్రన్స్ & జనరల్ హాస్పిటల్
న్యూ బస్టాండ్ దగ్గర, హైదరాబాద్ రోడ్,
మండలపేట్, నారాయణఖేడ్, సంగారెడ్డి


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29 ANNIVERSARY 1996 - 2025
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు శుభాకాంక్షలతో....
డైరెక్టర్లు:
జి.మనిదీప్, ఎస్.రాజిరెడ్డి, జి.మోహన్ రెడ్డి, ఎస్.రాజేందర్ రెడ్డి,
డి.రాజేందర్, జి.రమేష్, పి.నవీన్ రెడ్డి, జి.గంగాధర్
సదాశివ ఇండస్ట్రీస్
కల్వకుంట, నిజాంపేట్ మండలం, మెదక్ జిల్లా


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29 ANNIVERSARY 1996 - 2025
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు శుభాకాంక్షలతో....
శ్రీ రఘురామ
ఆగ్రో ఫార్మ్స్
గ్రామం & మండలం: నిజాంపేట్, మెదక్ జిల్లా


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు శుభాకాంక్షలతో....
అధ్యక్షులు: వెంకన్న సాగర్ కోశాధికారి: గొల్లపల్లి మల్లేష్
నారాయణఖేడ్ డివిజన్
మెడికల్ అసోసియేషన్


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మండల పరిషత్ కార్యాలయం & సిబ్బంది
నిజాంపేట్ మండలం


వార్తకు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వార్త 29వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు
తహసీల్దార్ కార్యాలయం & సిబ్బంది, నిజాంపేట్ మండలం


VISHNU
UNIVERSAL LEARNING
BVRIT.
#No.1 Engineering College in Telangana for Diversified Placements
B.V RAJU INSTITUTE OF TECHNOLOGY
UGC-Autonomous, NBA & NAAC Accredited
Industry Connect with Liaisoning Offices across INDIA
100+ Acres Green Campus with best infrastructure
Courses Offered: B. Tech in Bio-Medical, Chemical, Pharmaceutical, Civil, Mechanical, CSE, AI&ML, Data Science, AI &DS, CSBS, ECE, EEE. M. Tech and MBA
Narsapur, Medak (District)
www.bvrit.ac.in

# వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
















అట్లనే ఒక వెండి. ప్రభను మకర తోరణం కట్టించి దాని కొనలను గద్దెలోపలికి దింపి సిమెంట్ తో కట్టడం జరిగింది.

అప్పుడు దొంగల భయం. స్వామివారి కలికి ఉన్న బంగారు కడియంకు ఆశప డి స్వామివారి విగ్రహానికి ఉన్న కాలును ఖండించి కడియం దొంగలించి పారి పోతుంటే ఆలయ పొలిమేరలో రక్తం కక్కుకొని సచ్చిపోయిండ్రు. అప్పుడు శిథిలమైన ఆ వీరభద్రస్వామి విగ్రహం పూజలకు పనికిరాదని, దాని స్థానంలో కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించుమని అప్పటి తాలూకా దారు మహారాజశ్రీ జైరావు గారు నిర్ణయించినారు. కాని వారికి కలలో స్వామి సాక్షాత్కరించి మరొక విగ్రహం ప్రతిష్టించవద్దని దానికి సంప్రోక్షనాది పూజలు చేయించుమని ఆజ్ఞా పించుట చేత భైరవమూర్తి గారిని ఆ కార్యక్రమం కొరకు నియమించిండ్రు. భైరవ మూర్తిగారు ఆరాద్య బ్రాహ్మణుడు. శివభక్తి తత్పరులు మంత్రవేత్తలు, నియమ నిష్టాగరిష్టులు, 40 రోజుల మండల దీక్షలో శాస్త్రోక్తంగా స్వామి వారి విగ్రహమును సంప్రోక్షణాది కర్మలు చేయించినారు. వారు చేసిన మేలుకు గుర్తుగా రథోత్సవం రోజున రథం ముందు పుట్నాలు, వేయించిన శెనగలు నేటికి చల్లుతారు. మఠాధిపతి నూరందు గారు మఠం వీరన్న గారు, కమ్మలి చెన్న బస్వన్న గారు ఈ ఆలయ అభివృద్ధి చేయదలంచి హైదరాబాద్ వాస్తవ్యులు ముప్పారపు రామన్న గుప్త గారిని ఆశ్రయించినారు. ఆ గుప్తగారు కాశీ నుంచి శివలింగాన్ని తెప్పించి ప్రతిష్టించుటయే కాక యాత్రికుల సౌకర్యా ర్థం ఒక సత్రమును కట్టించిండ్రు. బావిని త్రవ్వించిండు. ఈ వీరభద్రస్వామి ఆలయం నుంచి రెండు మెళ్ళ దూరంలో చుక్కల గట్టు కలదు. దానిమీద ఒక పుట్ట వద్ద శివాలయం ఉన్నది. ఈ గట్టుమీద శివునికి ప్రీతికరమైన బిల్వ వృక్ష ములు లెక్కలేనన్ని ఉన్నవి. మైసాక్షి చెట్లు విరివిగా ఉన్నాయి. ప్రతి సోమ వారం మధ్యరాత్రి పుట్టలో ఒక అద్భుతమైన ధ్వని వినపడుతుంది. ఆ ధ్వనిని చుక్కల గట్టు నున్న శంబువు ధ్వని అని భక్తులు విశ్వసిస్తారు. ఈ ఆలయ మున ప్రశాంత వాతావరణం, ప్రకృతి సౌందర్యం కలిగి భక్తులకు ఆనంద దాయకం అగుచున్నది. శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర ఆలయం తూర్పు ముఖ మై 24 స్తంబాల ముఖ మండపంగా వీరాజిల్లుతున్నది.

15లో







చాలా పురాతనమైన మహిళ ఆలయం గర్భాలయమున వీరభద్రస్వామి విగ్రహము కాశీ విశ్వేశ్వర లింగము మూల విగ్రహములు, ఉత్సవ విగ్రహములు, వీరభద్ర స్వామి, భద్రకాళీ, గణపతి, నంది, మొదలగు విగ్రహాలు దర్శనమిస్తాయి. మండపమునకు ముందు నందీశ్వర విగ్రహం భద్రకాళీ అమ్మవారి ఆలయము, గణపతి విగ్రహము కల్యాణ మండపం, అగ్ని గుండము, శివుని విగ్రహము, రాజగోపురము, ధ్వజస్తంబము, రథశాల, దేవాలయం చుట్టు యాత్రికుల సౌకర్యార్థం ధర్మసత్రములు నిర్మింపబడి ఉన్నవి. మరికొన్ని నిర్మాణంలో ఉన్నవి. ఆలయానికి ఫర్లాంగు దూరంలో హనుమాన్ దేవాలయము, రెండు ఫర్లాంగుల దూరంలో నూతన కమాన్ ఎల్లమ్మ దేవాలయము, ఆలయం ముందు తూర్పు దిశగా పాత గుడి వద్ద అయ్యప్ప దేవాలయం సాయిబాబా మందిరము, శివాలయము, నాలుగైదు ఫర్లాంగుల దూరంలో మెదక్‌హైదరాబాద్ మార్గన్ని కలుపు ప్రభుత్వ రోడ్డు కలిసే దగ్గర శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళీ మున్నగు విగ్రహాలు గల కమాన్ ఉన్నది. ఆలయమునకు దక్షిణోత్తరములలో దేవాలయ అర్చకులగు మఠం మడపతి తమ్మలి వాళ్ల ఇతర కులస్తులు నివాసమున్న వీరన్నగూడెం అను కుగ్రామం ఉన్నది. ఎండాకాలం, వర్షాకాలం, చలికాలం ఏదైనా ప్రతిరోజు మంగళవాయిద్యములు ఏర్పాటు చేయనైనది. వాయిద్యకారుల పోషణార్థం మహారాజశ్రీ ముచ్చర్ల భూమయ్య గుప్త సికింద్రాబాద్ వాస్తవ్యులు 26 ఎకరాల మెరక భూమిని స్వామి వారికి సమర్పించుకున్నారు. దీనిని దేవాలయం వారు తమ ఆధిపత్యంలోకి తీసుకున్నారు.

**గర్భాలయము :**

వెండిప్రభ, మకరతోరణంతో గర్భాలయంలో నెలకొన్న వీరభద్ర స్వామి వెండి కళ్లతో కోరమీసాలతో నుదుట విబూది రేఖలతో నడుమ కుంకుమ బొట్లతో కిరీటదారుయై ధీరగంభీర వదనంతో దర్శనమిస్తాడు. స్వామి కుడిచేతుల్లో త్రిశూలం కత్తి, ఎడమ చేతుల్లో డమరుకం, గదాదండం ఉన్నాయి. ముందు ఉన్న విశేశ్వర లింగానికి అభిషేకాలు జరుపుతారు. స్వామివారికి హారతులు ఇచ్చి భక్తులకు తీర్థాన్ని సేవింపజేస్తారు. గర్భగుడిలో స్వామివారి ముందు ఉన్న విశ్వేశ్వర లింగానికి పాలతో కొబ్బరి నీళ్లతో పసుపు కుంకుమలతో పవిత్ర జలాలతో అభిషేకం చేస్తారు. లింగానికి గంధంతో చేసే అభిషేక లేపనం నయనాదంకరం. శ్రీ వీరభద్రస్వామి కొలువైన ఆలయ ప్రాంగణంలో ప్రతి కృతువు, భక్తులు ఆచరించే విధులు భక్తిశ్రద్ధలతో తొణికిసలాడుతాయి. ఒల్లుబండ, గండదీపం, ప్రదర్శనలు పుట్టు వెంట్రుకల ఆర్చణలు, పెళ్లిళ్ల ప్రస్తాయన పూజలు ఇట్లా ఆలయంలో జరిగే ప్రతి కార్యక్రమం విలక్షణంగా సాగుతుంది.

**ఒల్లుబండ**

వీరభద్ర ఆలయంలో ఉన్న ఒల్లుబండ ఒక విశిష్టమైనది. వర్థుల ఆకారపు ఈ బండ పసుపు కుంకుమలు అద్దుకొని కనిపించడమే, కాక భక్తుల మనోవాంచ ఫలిస్తుందని భక్తుల విశ్వాసం. మనస్సులో ఏ కోరికలు కోరుకున్నా తర్వాత ఈ బండమీద రెండు చేతుల బ్రొటన వేళ్లను నొక్కి ఉంచి ఓం నమః శివాయ అని ధ్యానించుకుని ఏకాగ్రత నిల్పితే మనుస్సులో ఉన్న కోరికలు ఫలిస్తాయా లేదా అన్నది నిజ నిర్ధారణం అవుతుందని పూర్తి విశ్వాసం. మనస్సు పరిపరి విధాలుగా భాదతో ఉన్న స్వామి అగ్రహం లభిస్తుంది.పుట్టువెంట్రుకలు

పుట్టువెంట్రుకలు తీయడం ఈ ఆలయంలో భక్తులు నిర్వహించుకొనే మరొక శుభకార్యం, చిన్న పిల్లల పుట్టువెంట్రుకలు, పెద్దవాళ్ల తల నీలాలు స్వామి వారి సన్నిధిలో తీస్తారు. ఇక్కడ గ్రామంలోని నాయిబ్రాహ్మణులకు వతన్ ఉన్నది. ముందుగా
పసుపు కుంకుమ, కుడుక రవికె బట్ట,

16లో















బియ్యం వంటి వాటితోపాటు నగదు కూడా కట్నంగా మంగళి వారికి సమర్పిస్తరు.

**ప్రస్తాయనం**

వివాహాది శుభకార్యాలకు ముందు లేదా తర్వాత పెళ్లివారు వధూవరులు శ్రీ వీరభద్రస్వామి వారికి చేసే పూజ ఇది. ఈ ప్రస్తాయనం ఆలయంలో చేసుకుంటే భాగ్యదాయకమని భావిస్తారు. ప్రస్తాయనం ముందుగా కత్తి రోకలితో కొత్త బట్టలో పోసిన బియ్యంను దంచుతారు. మూడు కలశాలను ఒకదానిపై ఒకటి ఉంచి పైన కంచుడు పెట్టి ప్రమిద ఉంచుతారు. కలశాల శ్రేణిముందు వీరభద్రస్వామి యొక్క చిన్న విగ్రహామును ఉంచి ఆకు, వక్కలు, రవికె బట్ట, పువ్వులు ఉంచి ప్రస్తాయనం చేస్తారు. పూజారులు ఇద్దరు కలశాలను చెరొక్కవైపు పైకి లేవదీసి పట్టుకుంటారు. ప్రస్తాయనం జరిపిన వారు వాటి కింద నుంచి తరలి వెళ్తారు.

**అద్దాల మండపం :** దీప ప్రతిబింబాలతో దగద్దదగాయ అద్దాల మండపంలో ప్రకాశించే ఇందులో శంకరుడు, పార్వతీదేవి, వీరభద్రుడు ఆ వెండి ఊయలలో దర్శనమిస్తారు. దర్శన భాగ్యం కలిగినంతనే పాప పరిహారం, జీవన సాపల్య మార్గం, కోర్కెలు, తీరే ఆనం దానుభూతులూ కలుగుతాయి

**భద్రకాళి మాత**

పార్వతీదేవి శరీరం నుంచి భూత కోటితో కూడుకొని అవతరించిన మాత భద్రకాళీ మాత ఆలయంలో ఓ విశిష్ట రూపిణియై భక్తులకు దర్శనమిస్తుంది. 17లో


















నవశ్రీ చక్రాల సహితంగా కనిపించే భద్రకాళి అమ్మవారి దివ్యమంగళ స్వరూపం సర్వశుభ ప్రదం. సకల మంగళకరం. అమ్మవారి గుడి వెనక గోడపై నవదుర్గల మూర్తులు ఉన్నాయి. 1) శైలపుత్రి, 2) బ్రహ్మచారిణి, 3) చంద్రగంట, 4) కూష్మాండ, 5) స్కందమాత, 6) కాత్యాయిని, 7) కాళరాత్రి, 8) మహాగౌరి, 9) సిద్ధిదాత్రిలుగా అమ్మ వారు నవమూర్తులుగా దర్శనమిస్తుంది. భద్రకాళి అమ్మ చతుర్భుజమై సింహవాహ నారుడియై దర్శనమిస్తుంది. అమ్మ వారి కుడి చేతుల్లో డమరుకం త్రి శూలం ఎడమ చేతుల్లో పుస్తకం, శంఖువుతో రూపు కడుతుంది. శిరమున ఛత్రం పరిపుష్టితమై ఉం టుంది. ఇక్కడి భద్రకాళి ఆలయం విశిష్టత మరెక్కడా లేని విధముగా 8 శ్రీ చక్రములు అమ్మవారి ముం దు ఉన్నాయి. సకల జనులను కా పాడే చల్లని మాత భద్రకాళి మాత.




**కుంకుమ పూజలు**

ఏనిమిది శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు భక్తులు సమిష్టిగా నిర్వహిస్తారు. అమ్మవారి పాదాల దగ్గర ఉన్న శ్రీ చక్రానికి విశిష్ట పూజలొనర్చి హారుతులిచ్చి, తీర్థ ప్రసాదాలను అందిస్తారు. మేరు శ్రీ చక్రం ఇక్కడి అమ్మవారి ఆలయంలో విశిష్టమైనది. శ్రీ చక్రంలో 33 కోట్ల దేవతలు నెలకొని ఉంటారు. కనుక శ్రీచ క్రం పూజించడం సర్వదేవతా సమార్చనమే. భద్రకాళి అమ్మవారికి ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకుని అమ్మవారి కృపకు పాత్రులవుతుంటారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తులు కట్టిన ముడుపులు అనేకం కనపడతాయి. ముతైదువతనంతో సర్వ శుభాలతో పిల్లాపాలలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సకల సంపదలచ్చి అమ్మ కాపాడుతుంది.

**శివతాండవం :** శివతాండవ స్వరూపుడు ధైర్యాభయాభిష్ట వరదుడు దుష్టశిక్షణా శిష్టరక్షణ గావించే స్వామి శ్రీ వీరభద్రుడు కోరిన వరాలిచ్చే భక్తుల అభిష్టాన్ని నెరవేర్చే దైవంగా పూజలందుకుంటున్నాడు. భద్రకాళిమాత పరత్కుష్ట ప్రదాతయైన శ్రీ భద్రకాళి సహిత వీరభ్రదస్వామి వారి కరుణా కటాక్షం వీక్షణాలు మనందరి మీద ఉండాలని కోరుకుంటూ అనేక మొక్కులు ముడుపులు కడతారు. తలనీలాలు ఇస్తారు. కోరమీసాలు చేయిస్తారు. కోడె లాగెలను తిప్పుతారు. శావలు తీస్తారు. ప్రస్తాయనం చేస్తారు. సత్యనారాయణ కథలు చెప్పిస్తారు. గండదీపం తీస్తారు. అగ్నిగుండాలు తొక్కుతారు. దండకాలు వేయుట వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. పత్రి పూజలు బిల్వార్చనలు, నైవేద్యం అభిషేకలు జరుపుట అనేక కార్యక్రమాలు జరుపుతారు.

**దండకాలు**

అర్చకులు దండకాలు గోచరిస్తే ఉపద్రవాల నుంచి బయటపడవచ్చని యక్ష, యమ, బ్రహ్మ, రాక్షస, శాకిని, ఢాకిని, సర్ప, శ్వాస, జ్వర, నరగోశ శతృగోస వంటి వాటి నుంచి విముక్తి పొందవచ్చని భక్తులు దండకాలు వేయిస్తారు. శివతత్వాన్ని పరిరక్షించడంలో వీరభద్రుడు అరవీర భయంకరుడు ఆ రౌద్రకారుడిని ప్రసన్నరూపుడిగా చేసి భక్తజన కోటికి ఆశీస్సులు అందిం చేందుకు పరిపరి విధాలుగా అర్చిస్తారు. సుప్రభాత అభిషేక పూజార్చనలతో నిత్య పూజా విధానం మొదలవుతుంది.

18లో

# వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వీరభద్రస్వామికి ఇష్టదైవమైన పరమ శివుడిని లింగాభిషేకాలు వివిధ క్రతువులు సమస్తం నయన మనోహరంగా జరుగుతాయి. 108 శైవ క్షేత్రాలలో ప్రఖ్యాతి గాంచిన క్షేత్రాలలోతెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన క్షేత్రం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి క్షేత్రంఒక్కటి. ఇక్కడి శివ భక్తులే ఎక్కువగా ఉన్నారు. ప్రతియేటా ఉగాది ముందు స్వామివారి విశేష పూజలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో లక్షలాదిగా భక్తులు పాల్గొంటారు. బ్రహ్మోత్సవాలలో ఎక్కడ చూసినా భక్తుల సందడే కనిపిస్తుంది. ఊరు ఊరంతా శుద్ధి పరుచుకుని చుట్టాలను పిలుచుకుంటారు. నిష్టతో స్వామివారి ఆలయానికి వస్తారు. ఆలయంలో పనులు సబ్బండవర్ణాలవారు బాధ్యతగా పంచుకుంటారు. శావలు వేసుడు నుంచి రథోత్సవం వరకు పనిబాటలోల్లంతా ఆలయం వద్దనే ఉంటారు. పటేల్, పట్వారి, కాపు, కర్ణాలు, కావలి, మస్కూరి, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, నీరుడి, తలారి, సబ్బండ జాతుల సమూహంగా జరిపే జాతరలో బండ్లు బోనాలు దింపడం అగ్ని గుండాలు కళ్యాణం రథోత్సవం వంటి కార్యక్రమాలు జరుపుతారు. యక్షగానాలు భాగవతం చిడుతలు శివతాండవం హరికథ, బుర్రకథ పౌరాణిక నాటకాలు, జానపదుల జాతర కోలాటం, డప్పు, డోలు, మంగళ వాయిద్యాలు మారుమోగే ఆటపాటలతో ఆలయ ప్రాంగణమంతా కళకళలాడుతుంది. అనాధిగా వివిధ రాష్ట్రాల ప్రజలు ఇక్కడి జాతరకు తండోపతం డాలుగా తరలివస్తారు.


















# వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు














# బీరంగూడలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి

-మహాశివరాత్రికి ఘనంగా బ్రహ్మోత్సవాలు

-లక్షలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు

భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు

**అమీన్ పూర్ ( ప్రభాత వార్త)** మల్లికార్జున స్వామి ఆలయం పటాన్‌చెరు మండలంలో అమీన్ పూర్‌కు సమీపంలోని బీరంగూడ అనే గ్రామంలో ఉంది. రెండవ శ్రీ శైలం అని పిలువబడే ఈ ఆలయం 13వ శతాబ్దం నుండి ఉందని ప్రజలు నమ్ముతారు.

**..పుణ్యక్షేత్ర చరిత్ర..**

భోగ మహర్షి, బృగు మహర్షి అనే ఇద్దరు ఋషుల కృషి ఫలితంగా ఈ ఆలయం స్థాపించబడిందని ప్రజలు నమ్ముతారు. భక్తులు ఆలయం లోపలి మార్గం గుండా ప్రయాణించేటప్పుడు ఒక శివలింగాన్ని కనుగొంటారు. లోపలి మార్గం శ్రీశైలానికి దారితీస్తుందని ప్రజలు నమ్ముతారు. గతంలో నాలుగు అడుగుల వీరభద్రుడి విగ్రహం ఉండేది, దాని ఫలితంగా ఈ ఆలయాన్ని వీరప్ప లేదా బీరప్ప అని పిలిచేవారు. నేడు, ఈ ప్రదే శం బీరంగూడ అని పిలువబడింది. కాకతీయుల పాలనలో ఈ ఆలయం గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది 1980 లలో చాలా అభివృద్ధి చెందింది.

**మహాశివరాత్రికి బ్రహ్మోత్స వాలు..**

తెలంగాణలో ప్రసిద్ధ దేవాలయం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం మహా శివరాత్రి మహోత్స వాలకు ముస్తాబ వుతుంది శ్రీభ్రమరాంబ మల్లి కార్జున స్వామి దేవాలయం 13 వ శతాబ్దంలో వెలిసిందని అర్చకులు చెబుతున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ఆమీన్ పూర్ మున్సి పాలిటీ పరిధి లో బీరంగూ డలో నిర్వహించే శ్రీ భ్రమరాంబిక మల్లి కార్జున స్వామి శివాల యంలో మహా శివరాత్రి బ్రహ్మోత్స వాలకు భారీ ఏర్పాట్లతో ఆలయాన్ని వివిధ రకాల పూలతో, విద్యుత్ కాంతులతో సుందరంగా తీర్చిదిద్దు తారు. శివరాత్రి సందర్భంగా శివాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, వైద్య సౌకర్యాలు, చలువ పందిళ్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరి గింది. భక్తులకు పండ్లను పంపిణీ చేస్తారు. మహా శివరాత్రి పండుగకు భక్తుల రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని భారీ క్యూలైన్ల ఏర్పాటుతో పాటు బీరంగడూ కొండ పైకి వెళ్లే భక్తులకు మార్గం పనులు పూర్తి చేస్తారు. దేవాలయానికి వచ్చే వాహ నాలకు కావలసిన పార్కింగ్ స్థలం కోసం అధికా రులు ఏర్పాట్లు పూర్తి చేస్తారు. మహా శివరాత్రి సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, పటాన్ చెరు తదితర ప్రాంతాల నుంచి భక్తుల రాక పోకలకు ప్రత్యేక బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. సుమారు మూడు నుండి నాలుగు లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని నిర్వాహకులు తెలిపారు.



















## భక్తుల కొంగుబంగారం శ్రీ వేదమాత గాయత్రి దేవి క్షేత్రం

**--రోజువారీగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు**

**-ఇతర రాష్ట్రాల నుండి విచ్చేస్తున్న భక్తులు**

**-కోరిన కోరికలు తీరుతాయంటున్న భక్తులు**

రామచంద్రాపురం/పటాన్ చెరు:(మైకోటి శ్రీనివాస్/కొత్తకొండ సత్యం) భక్తులకు కోరికలు తీర్చే కొంగు బంగారంగా శ్రీ వేదమాత గాయత్రి దేవి క్షేత్రం విరజిల్లుతుంది. ఈ క్షేత్రం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ నగర్ న్యూ ఎంఐజిలో కొలువుదీరింది. ఈ యొక్క ఆలయంలో గణపతి, పంచముఖ శివాలయం, కాలభైరవ, ఆంజనేయస్వామి, నవగ్రహాలు, మానసా దేవి, దత్త మందిరం, గోశాల, యాగశాలు ఉన్నాయి. 2006, మే సంవత్సరం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు మొదలుకొని దినదిన అభివృద్ధి చెందుతుంది. ముందుగా గాయత్రి దేవి ఆలయంలో కార్తీక మాసం, శ్రావణ మాసం, దసరా నవరాత్రులు, ప్రతి అమావాస్యనాడు కాల భైరవుడికి విశిష్ట పూజా కార్యక్రమాలతో పాటు అన్న ప్రసాద వితరణ కొనసాగుతాయి. ప్రతి పౌర్ణమికి సాయంత్రం సామూహిక చండీహోమం నిర్వహిస్తారు.

23లో







































# పేద ప్రజల ఆశాజ్యోతి పరిపాటి శ్రీనివాస్ రెడ్డి

**-సుమారు 15 పైగా ఆలయాల నిర్మాణాలు**

**న- పేదలకు అండగా సేవా కార్యక్రమాలు**

**పటాన్ చెరు ,ప్రభాతవార్త :** ఎస్ఆర్ఆర్ ఫీచర్ డెవలప్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, మహాత్మా గాంధీ పురస్కారం అవార్డు గ్రహీత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారు. వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు, పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనకు తోచిన విధంగా ఆర్థిక సాయం అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. వివిధ ప్రాంతాలలో సుమారు సొంత నిధులతో 15 కు పైగా ఆలయాలను నిర్మించి, ఆలయ దాతలుగా నిలిచారు. పరిపాటి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. నిరంతరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, ఆయన అనుచరులకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేనున్నానంటూ తనకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందజేస్తూ అందరికీ అండగా నిలుస్తున్నారు. అందరి బాగోగులు చూసుకుంటూ, అందరి మననలు పొందుతున్న పరిపాటి శ్రీనివాస్ రెడ్డి మరింత ఉన్నత స్థానం చేకూరాలని ఆయన అనుచరులు, శ్రేయోభిలాషులు కోరుతున్నారు.

-(సత్యం పటాన్ చెరు)

# వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు












ఈ ఆలయంలో ప్రత్యేకత ప్రతి అమావాస్య రోజు కాలభైరవుడికి కూష్మాండ దీపాలతో ఆరాధన నిర్వహిస్తారు. ఈ ఆలయానికి ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాల నుండి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమావాస్యనాడు కాలభైరవుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పెళ్ళికాని వారికి, సంతానం లేని వారికి, ఉద్యోగం కొరకు, రకరకాల సమస్యలతో ఉన్న వ్యక్తులతో ప్రత్యేక పూజలు చేయిస్తారు. ప్రతి సంవత్సరం జ్యేష్ట శుద్ధ పంచమి నాడు మూడు రోజులపాటు మే నెలాఖరున లేదా జూన్ మొదటి వారంలో శ్రీ వేద మాత గాయత్రి దేవి క్షేత్రం వార్షికోత్సవ ఉత్సవాలు కొనసాగుతాయి. కార్తీకమాసంలో శివుడికి కార్తీక పౌర్ణమి రోజున జ్వాలా తోరణం, భాస్మాభిషేకం, లక్ష తులసి, లక్ష బిలీవాలతో విశేష పూ జలు నెలపాటు విశేషంగా కొన సాగుతాయి.

**ఆలయంలో రోజువారీగా పూజా కార్యక్రమాలు**

శ్రీ వేదమాత గాయత్రి దేవి క్షేత్రం ప్రధాన అర్చకులు, శ్రీ కాలభైరవ ఉపాస కులు యామ వరం రఘువీరశర్మ

ఆలయంలో రోజువారీగా పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని శ్రీ వేదమాత గాయత్రి దేవి క్షేత్రం ప్రధాన అర్చకులు,

24లో












# వార్త 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు





శ్రీ కాలభైరవ ఉపాసకులు యామవరం రఘువీ రశర్మ తెలిపారు. ఆలయంలో సామూహిక సత్య నారాయణ వ్రతాలు కొనసాగుతాయని తెలిపారు. మహాశివరాత్రి రోజున ఉదయం నాలుగు గంటల నుండి తెల్లవారుజామున 4 గంటల వరకు 24 గంటల పాటు శివుడికి ప్రత్యేక అభిషేకాలు కొన సాగుతాయని అన్నారు. ఆషాడ మాసంలో దుర్గ అమ్మవారికి బోనాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. రోజువారీగా పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఆలయం ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8:30 వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. అదేవిధంగా ఆలయానికి రాజకీయ ప్రముఖులతో పాటు సినీ రంగానికి చెందిన నటులు దర్శించుకుంటారని ఆయన పేర్కొన్నారు.

